ప్రభాత PRABHATA SURYA
సూర్య
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వెల రూ.5/ - పేజీలు : 8 సోమవారం 8 సెప్టెంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## జీఎస్టీ 2.0 ఎఫెక్ట్: రూ.2 లక్షలు తగ్గిన ఫేమస్ కారు ధర

జీఎస్టీ సమావేశం తరువాత వచ్చిన ప్రతిపాదనలు.. కార్ల రేట్లను తగ్గేలా చేశాయి. సెప్టెంబర్ 22 నుంచి కొత్త జీఎస్టీ అమలులోకి వస్తుంది. ఈ తరుణంలో హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ తన వాహనాల ధరలు భారీగా తగ్గుతాయని.. కొత్త ధరలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించింది. ప్యాసింజర్ వాహనాలపై జీఎస్టీ తగ్గింపు.. వినియోగదారులకు ప్రయోజనాన్ని కలిగిస్తుంది.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

# ఏం చేద్దాం?



## సీఎం రేవంత్‌రెడ్డితో 'బీఆర్ఎస్ ఎమ్మెల్యేల' కీలక భేటీ

- అదనపు అడ్వకేట్ జనరల్‌తో కలిసి గంటకు పైగా చర్చ
- సుప్రీంకోర్టు డెడ్‌లైన్, స్పీకర్ నోటీసులు, బీఆర్ఎస్ ఎన్నికల సన్నాహాల నేపథ్యంలో సమావేశానికి ప్రాధాన్యత
- నియోజకవర్గాల అభివృద్ధిపై చర్చించామని బయటకు చెబుతున్న ఎమ్మెల్యేలు
- కానీ తాము పార్టీ మారలేదంటూ స్పీకర్‌కు సమాధానం ఇవ్వాలని భేటీలో నిర్ణయం?
- భవిష్యత్ వ్యూహం, స్పీకర్‌కు ఏం జవాబు చెప్పాలో నిర్ధారించుకునేందుకే అంటున్న రాజకీయ వర్గాలు
- అన్ని విషయాల్లో తాను అండగా ఉంటానని ముఖ్యమంత్రి భరోసా!
- కడియం శ్రీహరి మినహా 9 మంది హాజరు
- భట్టి విక్రమార్క, పొంగులేటి,శ్రీధర్‌బాబు, మహేశ్‌గౌడ్ కూడా..


సూర్య హైదరాబాద్

రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి పార్టీ ఫిరాయించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న 9 మంది ఎమ్మెల్యేలు ఆదివారం రాత్రి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్‌లోని క్యాంపు కార్యాలయంలో దాదాపు గంటకు పైగా జరిగిన ఈ సమావేశానికి ఎమ్మెల్యేలతో పాటు కాంగ్రెస్ పార్టీ పెద్దలు, న్యాయ నిపుణులు కూడా హాజరు కావడం విశేషం. వీరి అనర్హత విషయంలో సుప్రీంకోర్టు డెడ్‌లైన్ విధించడం, సుప్రీం ఆదేశాల మేరకు పార్టీ ఫిరాయింపుపై జవాబు చెప్పాలని అసెంబ్లీ స్పీకర్ జారీ చేసిన నోటీసుల గడువు ముగుస్తుండడం, మరోవైపు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఆ పది నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో సీఎంతో ఫిరాయింపు ఎమ్మెల్యేల భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. సమావేశంలో తమ నియోజకవర్గాల అభివృద్ధి తమకు పాత కాంగ్రెస్ నేతలతో ఉన్న సమస్యల పరిష్కారం పైనే చర్చించామని ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ వర్గాలు బయటకు చెబుతున్నప్పటికీ.. రాజకీయ వర్గాల్లో మాత్రం మరో చర్చ జరుగుతోంది. సుప్రీంకోర్టులో కేసు, స్పీకర్ జారీ చేసిన - మిగతా2లో



## ఆమెకు అభద్రత!

- సురక్షితంగా లేమంటున్న 40 శాతం మహిళలు
- యువతులపై వేధింపులు గతేడాది కన్నా ఎక్కువ
- ఫిర్యాదులపై నమ్మకం లేనివారు 75 శాతం మంది
- మహిళల భద్రతా నివేదిక 'నారీ-2025'



## దేశంపై ప్రేమ ఉంటే నన్ను గెలిపించండి

- నాకు ఓటు వేస్తే.. భారతదేశ స్ఫూర్తికి వేసినట్లే
- ఉపరాష్ట్రపతిగా చాన్స్ ఇస్తే పార్లమెంటరీ సంప్రదాయాల్ని రక్షిస్తా
- లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి లేఖ

## ఉపరాష్ట్రపతికి రెగ్యులర్ వేతనం లేదు

రాజ్యసభ చైర్మన్‌గా నెలకు రూ.4 లక్షలు

రిటైరయ్యాక నెలకు 2 లక్షల పెన్షన్

# మూసీ పునరుజ్జీవానికి శ్రీకారం



- రూ,7,658 కోట్లతో గోదావరి తాగునీటి ప్రాజెక్టు ఫేజ్-2, 3 పథకాలకు నేడు శంకుస్థాపన చేయనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీల నీటి తరలింపు
- మూసీకి 2.5.. హైదరాబాద్ తాగునీటికి 17.5 టీఎంసీలు
- ఓఆర్ఆర్ ఫేజ్-2 తాగునీటి సరఫరానూ ప్రారంభించనున్న సీఎం

సూర్య హైదరాబాద్/హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన కలల ప్రాజెక్టుగా చేపట్టిన మూసీ పునరుజ్జీవ పనులకు సోమవారం శ్రీకారం చుట్టనున్నారు. ఇందులో భాగంగా రూ.7,360 కోట్లతో ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ చెరువులను మంచినీటితో నింపేందుకు ఉద్దేశించిన గోదావరి తాగునీటి ప్రాజెక్టు ఫేజ్-2, 3 పథకాలకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. దీంతోపాటు ఓఆర్ఆర్ ఫేజ్-2లోని ప్రాంతాలకు తాగునీటి స రఫరా కోసం చేపట్టిన ప్రాజెక్టులో నిర్మించిన 15 కొత్త రిజర్వాయర్లను ప్రారంభించనున్నారు. కాగా, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును హైబ్రిడ్ యాన్యునిటీ మోడ్ (హ్యామ్) విధానంలో - మిగతా2లో



## మోదీజీ దేశం మొత్తం మీ వెనకే ఉంది

- మీ దమ్మేంటో ట్రంప్‌కు చూపించండి'
- మీరు అమెరికా దిగుమతులపై 75 శాతం సుంకం విధించండి
- ట్రంప్ తలవంచుతాడో లేదో చూడండి'
- ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్

3లో

# రేపే ఉపరాష్ట్రపతి ఎన్నిక





- ఎన్‌డీఏ తరఫున సీపీ రాధాకృష్ణన్ 'ఇండీ' అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి
- పోలింగ్‌కు రెండు కూటములూ సిద్ధం
- ప్రధాని మోదీ ఆధ్వర్యంలో బీజేపీ ఎంపీలకు వర్క్‌షాప్
- నేడు విపక్షాల సభ్యులకు మాక్ పోల్
- సంఖ్యాబలం ఎన్‌డీఏ వైపే
- పార్లమెంటు ఉభయసభల్లో ప్రస్తుతం 781 మంది సభ్యులు
- వీరిలో పాలక కూటమి సంఖ్య 425
- 'ఇండీ'కి 311, ఇతరులకు 45
- క్రాస్ ఓటింగ్‌పై కాంగ్రెస్ ఆశలు

సూర్య న్యూఢిల్లీ

ఉపరాష్ట్రపతి ఎన్నికకు సర్వం సిద్ధమైంది. మంగళవారం జరిగే ఎన్నికల్లో పార్లమెంటు ఉభయసభల సభ్యులు ఓటర్లుగా ఉన్నారు. పాలక ఎన్‌డీఏ తరఫున మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67), విపక్ష 'ఇండీ' కూటమి నుంచి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి (79) పోటీచేస్తున్న సంగతి తెలిసిందే. తమ తమ ఎంపీలు ఓట్లు సక్రమంగా వేసేందుకు వీలు కల్పిస్తూ రెండు కూటము లూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశాయి. బీజేపీ ఎంపీలకు ఆ పార్టీ అధినాయకత్వం తలపెట్టిన రెండ్రోజుల వర్క్‌షాప్ ఆదివారం ఢిల్లీలో మొదలైంది. ప్రధాని మోదీ దీనికి హాజరయ్యారు. సోమవారం ఎన్‌డీఏ ఎంపీలతో కలిసికట్టుగా వ్యూహరచన చేయాలని బీజేపీ అగ్రనేతలు నిర్ణయించారు. ఇక విపక్ష ఎంపీలకు కాంగ్రెస్ సోమవారం మధ్యాహ్నం సంవిధాన్ సదన్ సెంట్రల్ హాలులో మాక్‌పోల్ నిర్వహించి.. ఓటు ఎలా వేయాలో వివరిస్తుంది. రాత్రికి ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే వారికి విందు ఇవ్వనున్నారు. అన్ని పార్టీల ఎంపీలూ ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. వివిధ రాష్ట్రాల్లో పర్యటించి ఆయా పార్టీల - మిగతా5లో



# రిజర్వేషన్లకు చట్టబద్ధత తర్వాతే ఎన్నికలకు

- బీసీ రిజర్వేషన్లకు బండి సంజయ్, కిషన్‌రెడ్డిలే అడ్డు
- బీజేపీ బండారం బయట పెట్టేందుకే 15న కామారెడ్డిలో సభ
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్

సూర్య కామారెడ్డి

స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించిన తర్వాతే ఎన్నికలకు వెళతామని టీపీ సీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆలస్యమైనా సరే రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధిస్తామన్నారు. బీసీలకు అన్యా యం చేస్తున్న బీజేపీ బండారాన్ని బయటపెట్టి, రిజర్వేషన్లకు అడ్డుతగిలేవారి భరతం పట్టేందుకు ఈనెల 15న కామారెడ్డి లో రెండు లక్షల మందితో సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకోసం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం సన్నాహక సమావేశం - మిగతా2లో

# సీఎం రేవంత్‌పై బీజేపీ పరువు నష్టం కేసు

## నేడు సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ



సూర్య న్యూఢిల్లీ

సీఎం రేవంత్ రెడ్డిపై తెలంగాణ బీజేపీ సుప్రీంకోర్టులో వేసిన పరువు నష్టం పిటిషన్‌పై సోమవారం విచారణ జరగనుంది. 2024 లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా కొత్తగూడెం సభలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బీజేపీ ప్రతిష్ఠను దెబ్బతీశాయని ఆరోపిస్తూ ఆ పార్టీ నేత కాసం వెంకటేశ్వర్లు గతేడాది హైదరాబాద్ ప్రజాప్రతినిధుల కోర్టులో ఫిర్యాదు చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దవుతాయని రేవంత్‌రెడ్డి తప్పుడు వ్యాఖ్యలు - మిగతా2లో

# జేఎన్టీయూలో అక్ర'మార్కు'లు

హైదరాబాద్, కూకట్‌పల్లి



జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పరీక్షల విభాగంలో కొందరు అధికారులు ఇంజినీరింగ్‌లో ఫెయిలైన విద్యార్థుల మార్కులు దిద్దేసి పాస్ చేస్తున్నారు. గుట్టుగా కొనసాగుతున్న ఈ వ్యవహారంపై కొద్దిరోజుల క్రితం అనుమానం రావడంతో ఆరా తీయగా గతేడాది జూన్‌లో అక్రమాలు జరిగాయని తేల్చారు. ఈ విషయం బయటికి వస్తే వర్సిటీ పరువుపోతుందని బాధ్యులైన వారిని తప్పించి అక్కడితో వదిలేశారు. పరీక్షల విభాగంలో పనిచేసే అధికారుల కంప్యూటర్లకు పాస్‌వర్డ్‌లు ఉన్నా, సీసీ కెమెరాలు పని చేస్తున్నా మార్కులు ఎవరు దిద్దారన్న అంశంపై ఇప్పటికీ స్పష్టతలేదు. విద్యార్థులు.. పరీక్షల విభాగంలో ఎవరిని సంప్రదించారు.. డబ్బులు ఎంత ఇచ్చారు.. అన్న ప్రశ్నలపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

**అక్రమాలు ఇలా...**

నిజామాబాద్‌లోని ఓ ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినికి ఒక సబ్జెక్టులో 8 మార్కులు రాగా.. 18 మార్కులు కలిపారు. తర్వాత గ్రేస్ మార్కులతో పాస్ చేశారు. ఆమె 2024 ఆగస్టు 28న పీసీ (ప్రొవిజినల్ సర్టిఫికెట్) తీసుకుంది. కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలోని ఇద్దరు విద్యార్థులకు మూడు సబ్జెక్టుల మార్కులు దిద్దారు. 3 మార్కుల నుంచి 18కి, సున్నా మార్కుల నుంచి 17, 18కి మార్చారు. తర్వాత గ్రేస్ మార్కులతో మూడు సబ్జెక్టుల్లో పాస్ చేశారు. కొత్త వీసీ ఫిబ్రవరి 18న బాధ్యతలు తీసుకోగా.. ఒకవైపు విచారణ జరుగుతుండగానే వీరిద్దరికీ ఓడీ (ఒరిజినల్ డిగ్రీ)లు ఆయన సంతకంతో బయటికి వెళ్లాయి.

పరీక్షల విభాగంలోని డేటాబేస్‌లో హాల్‌టికెట్ నంబర్లు ఉండవు. కేవలం బార్‌కోడే ఉంటుంది. సబ్జెక్టులను ఎడిట్ చేయాలంటే.. బార్‌కోడ్ సమాచారంతో పాటు హాల్‌టికెట్ నంబర్లు పక్కాగా తెలిసి ఉండాలి. ఇది ఈ విభాగం లోపల పనిచేసే వారు మాత్రమే చేయగలరు. గతంలోనూ ఇదే తరహాలో కొందరి మార్కులు మార్చినట్లు అధికారులు గుర్తించారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే విచారణలో నిజాలు బయటపడే అవకాశముంది.

**విచారిస్తున్నాం..**

మార్కులు దిద్దారన్న అంశంపై విచారణ చేపట్టాం. ఎవరు చేశారన్న దానిపై వివరాలు సేకరిస్తున్నాం. కొత్త వీసీ బాధ్యతలు స్వీకరించాక అక్రమాలకు పాల్పడిన విద్యార్థులకు ఒరిజినల్ డిగ్రీలు జారీ అయ్యాయన్నది అవాస్తవం.

# విద్యుత్ సామగ్రి

**టెండర్లలో ప్రైవేట్ కంపెనీల మాయాజాలం**

**పరిశీలనకు ఇచ్చే శాంపిళ్లే నాసిరకం!**

**కొనుగోలు సమయంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నాణ్యతను పరీక్షిస్తున్న సిబ్బంది**



హైదరాబాద్

విద్యుత్ సామగ్రి కొనుగోలు టెండర్లలో గోల్‌మాల్ జరుగుతోంది. ఏదైనా ఒక పరికరం కొనుగోలుకు టెండర్లను పిలిస్తే శాంపిల్‌ను కూడా కంపెనీలు దరఖాస్తుతో పాటు విద్యుత్ సంస్థలకు అందజేయాలి. దాని నాణ్యతను తనిఖీ చేసిన తరవాతే టెక్నికల్ బిడ్లను ఆమోదించాలనే నిబంధనను తాజాగా డిస్కంలు ప్రవేశపెట్టాయి. ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద కరెంటు సరఫరా ఆన్ ఆఫ్‌కు ఉపయోగించే ఏబీ స్విచ్‌లను టోకుగా కొనేందుకు తాజాగా దక్షిణ డిస్కం టెండర్లు పిలిచింది. మొత్తం 9 కంపెనీలు టెండర్లు దాఖలు చేస్తే వాటిలో 8 అందజేసిన శాంపిల్ ఏబీ స్విచ్‌లు నాసిరకం అని ప్రయోగశాల పరీక్షల్లో నిర్ధారణ అయినట్లు విశ్వసనీయ వర్గాలు 'ఈనాడు'కు చెప్పాయి. ఈ పరిస్థితులను బట్టి ఇంతకాలం టెండర్లు దక్కించుకుని సరఫరా చేసినవాటి నాణ్యత ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారింది.

**మూడు అంశాల్లో నాణ్యత తనిఖీ**

ఏబీ స్విచ్‌ను కొనే సమయంలో 3 రకాల అంశాలలో నాణ్యతను తనిఖీ చేయాలి. డిస్కం నిర్ణయించిన నిబంధనల ప్రకారం డిజైన్ ఉందా, దాని మందం ఎంత, రాగి రసాయనాల శాతం ఎలా కలిపారనే వివరాలను తనిఖీ చేయాలి. ఈ మూడు అంశాల్లో 8 కంపెనీలు ఇచ్చిన ఏబీ స్విచ్‌లు నాసిరకంగా ఉన్నాయి. ఇటీవల మరో రెండు పరికరాల టెండర్లకు సంబంధించి ఇలాగే శాంపిల్‌గా ఇచ్చిన పరికరాలు నాసిరకంగా ఉన్నట్లు తేలడంతో రెండుసార్లు డిస్కం నిలిపివేసింది.

**సామగ్రి తయారీలో నిబంధనల ఉల్లంఘన**

రాష్ట్రవ్యాప్తంగా ఏటా 50 వేలకు పైగా ట్రాన్స్‌ఫార్మర్లు, లక్షల సంఖ్యలో కరెంటు స్తంభాలు, తీగలు, ఇతర విద్యుత్ సామగ్రిని విద్యుత్ సంస్థలు కొనుగోలు చేస్తున్నాయి. వీటి తయారీలో పలు ప్రైవేటు కంపెనీలు నిబంధనలను పాటించడం లేదని విద్యుత్ ఇంజినీర్లే చెపుతున్నారు. కొత్త సామగ్రి ఏర్పాటు చేసిన కొద్దిరోజులకే సాంకేతిక సమస్యలు ఏర్పడి సరఫరా నిలిచిపోతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అందుకే విద్యుత్ సామగ్రి కొనుగోలు సమయంలోనే శాంపిళ్లు తీసుకుని నాణ్యతను తనిఖీ చేయాలని తాజాగా విద్యుత్ సంస్థలు నిర్ణయించడంతో లోపాలు బయటపడుతున్నాయి. గతేడాది భద్రాద్రి విద్యుత్కేంద్రంలో 400 కేవీ జనరేషన్ ట్రాన్స్‌ఫార్మర్‌లో కండెన్సర్, బుష్‌లు కాలిపోవడంతో ఆరునెలలకు పైగా రోజుకు అరకోటి యూనిట్ల విద్యుదుత్పత్తి నిలిచిపోయింది. ఈ ట్రాన్స్‌ఫార్మర్.. తయారీలో లోపాలవల్లనే కాలిపోయిందని పరీక్షల్లో తేలింది. దీని ఖరీదు రూ.20 కోట్లకు పైగా ఉండటంతో కొత్తది కొనేందుకు జెన్‌కో టెండర్ పిలిచింది. ఏటా విద్యుత్ పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్లు వేలసంఖ్యలో కాలిపోతున్నాయి. వాటిని కొనే సమయంలోనే నాణ్యతను తనిఖీ చేసేందుకు విద్యుత్ సంస్థలతో సంబంధం లేని మూడు ప్రైవేటు కంపెనీలకు అధికారులు బాధ్యతలు అప్పగించారు.

**రెట్టింపు ధరలు కోట్ చేసినా..**

గత నెలలో ఇన్సులేటర్ కొనుగోలుకు డిస్కంలు టెండర్లు పిలిచాయి. ఒక ఇన్సులేటర్ ధర మార్కెట్‌లో రూ.400 నుంచి రూ.450 వరకు ఉంటే రూ.800 వరకూ ఇవ్వాలని ఒక కంపెనీ టెండరు వేసింది. దాదాపు రెట్టింపు స్థాయిలో ధరలు కోట్ చేసినా ఆ టెండర్‌ను ఆమోదించాలని కొందరు వ్యక్తులు ఒత్తిడి తేవడంతో దానిని ప్రస్తుతం పక్కనపెట్టారు. ఈ ఏడాది డిస్కంలు రూ.4 వేల కోట్లతో ఆధునికీకరణ పనులను చేపట్టాయి. వాటికి అవసరమైన సామగ్రి కొనుగోలు టెండర్లపై తనిఖీలు చేస్తుండటంతో లోపాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి.

# వరంగల్‌లో జోరువాన



వరంగల్‌లో ఆదివారం ఉదయం ఆకస్మికంగా కురిసిన కుండపోత వర్షంతో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. పలు కాలనీలు జలమయం కాగా రోడ్లన్నీ చెరువులను తలపించాయి. ముఖ్యంగా వరంగల్ నగరంతో పాటు ఖిలా వరంగల్ మండలాల పరిధిలో భారీ వర్షం పడగా.. మిగతా మండలాల్లో ఓ మోస్తరు వర్షపాతం నమోదైంది. బాలసముద్రంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలోకి నీరు చేరడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అండర్ రైల్వే బ్రిడ్జి కింద రెండు ఆర్టీసీ బస్సులు వరదనీటిలో చిక్కుకున్నాయి. హఠాత్తుగా బస్సు ఆగిపోవడంతో అందులో ఉన్న 30 మంది ప్రయాణికులు ప్రాణభయంతో హాహాకారాలు చేశారు. సమాచారం అందుకున్న నగర పాలక సంస్థ మాన్సూన్ బృందాలు, పోలీసు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఇక భారీ వర్షానికి హనుమకొండ చౌరస్తా జలమయమైంది. ప్రధాన రోడ్లతో పాటు సమీపంలోని పలు కాలనీలకు వరదనీరు పెద్దఎత్తున చేరింది. ఇటు,హనుమకొండ చౌరస్తాలో ప్రధానరోడ్డు వెం బడి మోకాళ్ల లోతు వరద పొంగి ప్రవహించడంతో రోడ్లన్ని చెరువుల్ని తలపించాయి. శ్రీశైలం ప్రాజెక్టుకు ఆదివారం స్వల్పంగా వరద పెరిగింది. ప్రాజెక్టులోకి 1.92 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. మూడు గేట్ల ద్వారా 82,986 క్యూసెక్కులు.. కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాల ద్వారా 66,078 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. నారాయణపూర్ ప్రాజెక్టుకు 45 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో, 30 వేల క్యూసెక్కుల అవుట్‌ఫ్లో నమోదవుతోంది. ఇక, జూరాల ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 1.20లక్షల క్యూసెక్కులుగా నమోదైంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రస్ట్‌గేట్లు ఈ సీజన్‌లో ఆదివారం మూడోసారి తెరుచుకున్నాయి. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు గాను, 589.70 అడుగులకు చేరుకుంది.

## ఏం చేద్దాం?

-మొదటిపేజీ తరువాయి

నోటీసుల విషయంలో వ్యూహాన్ని ఖరారు చేసేందుకు, ఎలా ముందుకు వెళ్లాలి? ఏం చెప్పాలి అనేది నిర్ణయించేందుకే ఈ భేటీ జరిగిందని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి.

**సమావేశంలో ఏఏజీ..!**

ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పీసీసీ అధ్యక్షుడు బి.మహేశ్‌కుమార్‌గౌడ్‌తో పాటు అదనపు అడ్వకేట్ జనరల్ రజనీకాంత్‌రెడ్డి కూడా పాల్గొనడం విశేషం. కాగా ఎమ్మెల్యేలు దానం నాగేందర్, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మహీపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ సంజయ్, తెల్లం వెంకటరావు, కాలె యాదయ్యలు పాల్గొన్నారు. మరో ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరుకాలేదు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఈ భేటీలో ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసు, స్పీకర్ ఇచ్చిన నోటీసులపై చర్చ జరిగింది. దీంతో పాటు ఈ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు, స్థానిక కాంగ్రెస్ నేతలతో ఉన్న సమస్యలు తదితర అంశాలపై చర్చ జరిగింది. అయితే స్పీకర్ ఇచ్చిన నోటీసులకు ఎలా సమాధానం ఇవ్వాలన్న అంశంపై న్యాయ నిపుణులతో చర్చించిన అనంతరం.. తాము పార్టీ మారలేదని, బీఆర్‌ఎస్ లోనే ఉన్నామని, నియోజకవర్గ అభివృద్ధి నిమిత్తమే ముఖ్యమంత్రిని కలిసామనే రీతిలో సమాధానమివ్వాలనే నిర్ణయానికి ఎమ్మెల్యేలు వచ్చినట్టు తెలిసింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..అన్ని విషయాల్లో తాను అండగా ఉంటానని, పార్టీని, తనను నమ్మి వచ్చిన ఎమ్మెల్యేలను కాపాడుకునే విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకాడబోమని భరోసా ఇచ్చినట్టు తెలిసింది. నియోజకవర్గాల్లో పెండింగ్‌లో ఉన్న పనులకు వీలున్నంత మేర నిధులు మంజూరు చేస్తామని, నియోజకవర్గాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని సూచించినట్టు సమాచారం. స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో పాటు పాత కాంగ్రెస్ నాయకత్వంతో సమన్వయంతో ముందుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా కోర్టు కేసుల విషయంలో కూడా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చినట్టు సమాచారం.

**గతంలోనే కలవాలనుకున్నాం..**

సమావేశం అనంతరం ఓ ఎమ్మెల్యే 'సాక్షి'తో మాట్లాడుతూ.. అందరం కలిసి సీఎంతో సమావేశం అవుదామని గతంలోనే నిర్ణయించుకున్నామని చెప్పారు. ఆ మేరకే ఆయన్ను కలిశామని, అనేక అంశాలపై చర్చించామని, సీఎం కూడా తమకు భరోసా ఇచ్చారని తెలిపారు. నియోజకవర్గాల అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళ్దామని నిర్ణయించుకున్నామని వెల్లడించారు.

## రిజర్వేషన్లకు చట్టబద్ధత తర్వాతే ఎన్నికలకు

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి వేదికగా చేసిన డిక్లరేషన్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్న వాగ్దానం మేరకు తాము అధికారంలోకి రాగానే శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేసి, బీసీల జనాభా లెక్కలు తేల్చామన్నారు. దీని ప్రకారం బీసీలు 56.33 శాతం మంది ఉన్నట్లు తేలిందని, అందుకు అనుగుణంగా స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో అసెంబ్లీలో బిల్లుకు ఆమోదం సాధించిందని పేర్కొన్నారు. అయితే ఆ బిల్లును గవర్నర్ కేంద్రానికి పంపితే అక్కడ చట్టం చేయడానికి సహకరించాల్సిన బండి సంజయ్, కిషన్‌రెడ్డి అడ్డు తగులుతున్నారన్నారు.

**అమలు చేసి తీరుతాం..**

'కిషన్‌రెడ్డి, రాంచందర్‌రావులు బీసీలకు వ్యతిరేకంగా మాట్లాడితే అర్థం ఉంటుంది కానీ, బండి సంజయ్ మున్నూ రు కాపు.. అయినా దేశ్‌ముఖ్‌లా వ్యవహరిస్తున్నారు'అని మహేశ్‌గౌడ్ ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి.. రెడ్డి అయినా బీసీల కోసం కష్టపడుతున్నారన్నారు. ధర్మపురి అర్వింద్ బీసీ ల గురించి మాట్లాడడం లేదని, ఈటల రాజేందర్ ముఖం చాటేశారని విమ ర్శించారు. బండికి పౌరుషం ఉంటే మోదీ, అమిత్‌షాలను ఒప్పించి రెండు బిల్లులు, ఒక ఆర్డినెన్స్‌కు చట్టబద్ధత ఇప్పించాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్, కిషన్‌రెడ్డిలు ఎన్నికల్లో దేవుడి పేరుతో ఓట్లడుక్కునే బిచ్చగాళ్ల ని ఆయన విమర్శించారు.ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, ఎంపీ సురేశ్‌షెట్కార్, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, మదన్ మోహన్‌రావు, తోట లక్ష్మీకాంతరావు, భూపతిరెడ్డి, ఆది శ్రీని వాస్, వెడ్మ బొజ్జు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పాల్గొన్నారు.


## సీఎం రేవంత్‌పై బీజేపీ పరువు నష్టం కేసు

-మొదటిపేజీ తరువాయి

చేశారని పేర్కొన్నారు. దీనిపై కోర్టు ప్రజాప్రాతినిధ్య చట్టం–1951లోని సెక్షన్–125 కింద కేసు కొనసాగుతుందని తెలిపింది. దీంతో రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ ప్రసంగాలు అతిశయోక్తులతో ఉండేవేనని, వాటిని పరువు నష్టంగా పరిగణించలేమంటూ ట్రయల్ కోర్టు ఆదేశాలను హైకోర్టు రద్దు చేసింది. అయితే హైకోర్టు తీర్పును బీజేపీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఆ పిటిషన్ సోమవారం చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ధర్మాసనం ఎదుట విచారణకు రానుంది.

## మూసీ పునరుజ్జీవానికి శ్రీకారం

-మొదటిపేజీ తరువాయి



చేపడుతున్నారు. ఇందుకోసం ప్రభుత్వం 40 శాతం పెట్టుబడి పెట్టనుండగా, కాంట్రాక్టు సంస్థ 60 శాతం నిధులను సమకూర్చుకోనుంది. పనులు ప్రారంభమైన తరువాత నుంచి రెండేళ్లలో ప్రాజెక్టును పూర్తిచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టులో భాగంగా మల్లన్నసాగర్ రిజర్వాయర్ నుంచి 20 టీఎంసీల నీటిని తరలిస్తారు. వీటిలో మూసీ పునరుజ్జీవానికి 2.5 టీఎంసీల నీటిని కేటాయించి.. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాలను నింపనున్నారు. మిగతా 17.5 టీఎంసీలను హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాలకు వినియోగించనున్నారు. నీటి తరలింపు మార్గం మధ్యలో ఉన్న 7 చెరువులను కూడా నింపుతారు. 2027 డిసెంబరు నాటికి హైదరాబాద్ తాగునీటి అవసరాలు తీర్చేందుకు, ప్రతిరోజూ నల్లా నీటిని సరఫరా చేసేందుకు ఈ ప్రాజెక్టును ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుంది.

**15 రిజర్వాయర్ల ప్రారంభం..**

ఓఆర్ఆర్ ఫేజ్–2లో భాగంగా జీహెచ్ఎంసీ, ఓఆర్ఆర్ పరిధిలోని మునిసిపాలిటీలు, మునిసిపల్ కార్పొరేషన్లు, గ్రామపంచాయతీలకు తాగునీటి సరఫరా కోసం రూ.1,200 కోట్లతో చేపట్టిన ప్రాజెక్టు ఇప్పటికే పూర్తయింది. ఈ ప్రాజెక్టులో మొత్తం 71 రిజర్వాయర్లను నిర్మించగా.. వీటిలో 15 కొత్త రిజర్వాయర్లను సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ప్రారంభించనున్నారు. వీటి ద్వారా సరూర్‌నగర్, మహేశ్వరం, శంషాబాద్, హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం, ఘట్‌కేసర్, కీసర, రాజేంద్రనగర్, షామీర్‌పేట, మేడ్చల్, కుత్బుల్లాపూర్, ఆర్‌సీ పురం, పటాన్‌చెరు, బొల్లారం సహా 14 మండల్లాల్లోని 25 లక్షల మందికి తాగునీరు అందనుంది. మరోవైపు కోకాపేట లేఅవుట్ సమగ్ర అభివృద్ధిలో భాగంగా నియోపోలిస్ సెజ్‌కు తాగునీరు, మురుగునీటి వ్యవస్థ అభివృద్ధి కోసం రూ.298 కోట్లతో చేపట్టిన ప్రాజెక్టుకు సీఎం రేవంత్ శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనిద్వారా దాదాపు 13 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది.

# ఆమెకు అభద్రత!

దేశంలోని ప్రతి 10 మంది మహిళల్లో నలుగురు.. తాము ఏమంత సురక్షితంగా లేరని భావిస్తున్నారట. యువతుల్లో భయాందోళనలు గత ఏడాది కంటే పెరిగాయి. ఫిర్యాదు ఇస్తే న్యాయం జరుగుతుందన్న ఆశ బాధిత మహిళల్లో చాలా తక్కువగా ఉందట. పని చేసే చోట భద్రత గురించి మాత్రం.. సురక్షితమైన వాతావరణం ఉందని అత్యధికులు చెప్పారు. దేశంలోని మహిళల భద్రతా స్థితిగతులపై జాతీయ మహిళా కమిషన్.. 'నారీ 2025 వార్షిక నివేదిక, భద్రతా సూచిక' పేరిట విడుదుల చేసిన నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. –సాక్షి, స్పెషల్ డెస్క్

**వీధి లైట్లు.. ప్రజా రవాణా!**

'ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హెరాస్‌మెంట్' గురించి విన్నవారిలో చాలా మంది, ఆఫీసులలో అలాంటి యంత్రాంగం ఒకటి ఉంటుందన్న అవగాహన మహిళలకు భద్రత కల్పిస్తుందని అభిప్రాయపడ్డారు. మహిళల భద్రత అంటే కేవలం వారికి భౌతిక రక్షణను మాత్రమే ఇవ్వటం కాదనిబీ వారి మానసిక, ఆర్థిక, డిజిటల్ భద్రతలను కూడా కల్పించాలని నివేదిక సూచించింది.

స్థలాన్ని, సమయాన్ని బట్టి కూడా భద్రత అర్థం మారుతుందనీ, పగటిపూట సురక్షితమైన వాతావరణాన్ని నైట్ షిఫ్టులలో ఆశించలేమని మహిళలు అన్నారు.

వీధి లైట్లు లేకపోవటం, సరిగా లేని ప్రజా రవాణా వ్యవస్థ కూడా రాత్రివేళ మహిళలకు భద్రత లేకపోవటానికి కారణమని వారు తెలిపారు.

దేశంలోని 31 నగరాల్లో 12,770 మంది మహిళల అభిప్రాయాలు సేకరించి జాతీయ మహిళా కమిషన్ 'నారీ 2025 వార్షిక నివేదిక, భద్రతా సూచిక' రూపొందించింది. సర్వేలో దాదాపు 60 శాతం మంది మహిళలు తమ నగరాల్లో తాము సురక్షితంగా ఉన్నట్లు చెప్పగా, 40 శాతం మంది అంత సురక్షితంగా లేమని లేదా సురక్షితంగా అస్సలు లేమని భావిస్తున్నట్లు తెలిపారు.

యువతులలోని భయాందోళనలు గత ఏడాది కంటే పెరగటాన్ని కూడా నివేదిక గుర్తించింది. 2024లో సర్వేలో పాల్గొన్న మహిళల్లో 7 శాతం మంది బహిరంగ వేధింపులను గురయ్యామని చెప్పగా, 24 ఏళ్లలోపు యువతుల్లో ఇలా చెప్పిన వారి సంఖ్య గరిష్ఠంగా 14 శాతంగా ఉంది. ముఖ్యంగా చదువుకునే అమ్మాయిలు, ఉద్యోగినులైన యువ నిపుణులు, సామాజిక వేడుకల్లో పాలుపంచుకున్న మహిళలు వేధింపులకు గురైనట్లు సర్వే పేర్కొంది.

**ముగ్గురిలో ఒక్కరే ఫిర్యాదు!**

ఫిర్యాదు ఇస్తే న్యాయం జరుగుతుందన్న ఆశ బాధిత మహిళల్లో చాలా తక్కువగా ఉందని నివేదిక తెలిపింది. సర్వే ప్రకారం, వేధింపులకు గురైన ముగ్గురిలో ఒకరు మా త్రమే ఫిర్యాదు చేశారు. 75 శాతం మహిళలు.. తమ ఫిర్యాదులను అధికారులు పరిష్కరిస్తారని నమ్మటం లేదు. వేధింపులు, ఇతర ఘటనల్లో 22 శాతం వరకే కేసులు నమోదు కాగా, వాటిల్లో పరిష్కారం అయినవి కేవలం 16 శాతం మాత్రమే. వ్యవస్థపై అపనమ్మకం, బాధితుల మౌనం ఏ స్థాయిలో ఉన్నాయో ఈ లెక్కలు చెబుతున్నాయి. వేధింపు ఘటనల్లో 32 శాతం.. తెలిసిన ప్రాంతాలలో జరుగుతుండగా, 29 శాతం ప్రయాణ సమయాలలో సంభవిస్తున్నాయని నివేదిక తెలిపింది.

**కోహిమాలో సురక్షితం**

నగరాల వారీ భద్రతా అసమానతలను కూడా నివేదిక పొందుపరిచింది. కోహిమా, విశాఖపట్నం, భువనేశ్వర్.. భద్రతా సూచికలో అగ్రస్థానంలో ఉన్నాయి, తరువాత ఐజ్వాల్, గ్యాంగ్‌టక్, ఇటానగర్ ముంబై ఉన్నాయి. ఇందుకు భిన్నంగా పట్నా, జైపూర్, ఫరీదాబాద్, ఢిల్లీ, కోల్‌కతా, శ్రీనగర్, రాంచీ మరీ దిగువ స్థానాల్లో ఉన్నాయి. రాంచీ అంత సురక్షితమైనది కాదని 44 శాతం మంది మహిళలు భావిస్తుండగా, ఢిల్లీ ఫరీదాబాద్‌లలో ఈ శాతం దాదాపు 42గా ఉంది. దేశంలోని మహిళల భద్రతను పట్టణ పరిస్థితులు, అక్కడి పాలనా యంత్రాంగం పనితీరు ప్రభావితం చేస్తున్నట్లు 'నారీ 2025' తేల్చి చెప్పింది.

**పనిచేసే చోట భద్రమే**

పని చేసే చోట భద్రత గురించి 91 శాతం మంది మహిళలు.. కార్యాలయంలోని వాతావరణం సురక్షితంగా ఉందని తెలిపారు. అయితే వారిలో దాదాపు సగం మంది, తమ సంస్థ తప్పనిసరి 'లైంగిక వేధింపుల నివారణ' (పి.ఓ.ఎస్.హెచ్. %–% ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హెరాస్‌మెంట్) యంత్రాంగాన్ని అమలు చేస్తోందో లేదో తమకు తెలియదని చెప్పారు.

**వేధింపులు**

బహిరంగ వేధింపులకు గురయ్యామని చెప్పిన మహిళలు 7 శాతం. 24 ఏళ్లలోపు యువతుల్లో ఇది 14 శాతం.

వేధింపు ఘటనల్లో 32 శాతం తెలిసిన ప్రాంతాల్లోనే జరుగుతున్నాయి.

ముఖ్యంగా 38% ఇరుగు పొరుగు వారి వల్లే జరుగుతున్నాయి.

29 శాతం ప్రయాణాల సమయాలలో సంభవిస్తున్నాయి.

వేధింపుల్లో మాటలతో అత్యధికంగా 58 శాతం చోటు చేసుకుంటున్నాయి.

వేధింపులకు గురైనవారిలో ప్రతి ముగ్గురిలో కేవలం ఒక్కరే ఫిర్యాదు చేస్తున్నారు.

## హూతీల దాడులు.. ఇజ్రాయెల్ విమానాశ్రయంపైకి దూసుకెళ్లిన డ్రోన్

యెమెన్‌కు చెందిన హూతీ తిరుగుబాటుదారులు ఇజ్రాయెల్‌పై డ్రోన్లతో దాడులు చేపట్టారు. ఈ క్రమంలోనే ఓ డ్రోన్ అనూహ్యంగా ఇజ్రాయెల్ బహుళ అంచెల గగనతల రక్షణ వ్యవస్థలను దాటుకుని ఐలాట్ నగర సమీపంలోని రామోన్ అంతర్జాతీయ విమానాశ్రయంపైకి దూసుకెళ్లింది. దీంతో అప్రమత్తమైన అధికారులు.. గగనతలాన్ని కాసేపు మూసివేశారు. పలు విమానాలను దారి మళ్లించారు. అసలేం జరిగిందో పరిశీలిస్తున్నట్లు సైన్యం తెలిపింది. ఇటీవల యెమెన్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో హూతీల ప్రధాని హతమైన వేళ ఈ పరిణామం చోటుచేసుకుంది. "హూతీలు అనేక డ్రోన్లను ప్రయోగించారు. చాలావాటిని తమ దేశం వెలుపలే కూల్చివేశాం. ఓ డ్రోన్ మాత్రం రామోన్ అంతర్జాతీయ విమానాశ్రయంలోని ప్రయాణికుల టర్మినల్‌లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో గాజు కిటికీలు ధ్వంసమయ్యాయి. ఓ వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. నష్టం పరిమితంగానే ఉండటంతో.. కొన్ని గంటల్లోనే ఎయిర్‌పోర్టు కార్యకలాపాలు పునఃప్రారంభమయ్యాయి" అని ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు. ఈ దాడిని పకడ్బందీ మిలటరీ చర్యగా పేర్కొన్న హూతీలు.. శత్రుదేశపు విమానాశ్రయాలు ప్రమాదంలో ఉన్నాయని, విదేశీయులు అక్కడి నుంచి వెళ్లిపోవాలని హెచ్చరించారు. ఇరాన్ మద్దతు కలిగిన హూతీలు.. గాజా యుద్ధం నేపథ్యంలో పాలస్తీనీయన్లకు మద్దతుగా



ఇజ్రాయెల్‌పై దాడులకు పాల్పడుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే యెమెన్‌లో సమాంతర ప్రభుత్వాన్ని నడుపుతున్న హూతీలను టెల్‌అవీవ్ ఇటీవల కోలుకోలేని దెబ్బతీసింది. రాజధాని సనాలో వైమానిక దాడులు చేసి.. రెబల్ ప్రభుత్వ ప్రధాని అహ్మద్ అల్–రహావీ, ఉపప్రధాని మహమ్మద్ అల్–మేదానీతోపాటు పలువురు మంత్రులు తదితరులను మట్టుబెట్టింది. ఈ ఘటనకు ప్రతీకారం తీర్చుకుంటామని హూతీలు ఇప్పటికే హెచ్చరించారు. ఈ క్రమంలోనే తాజా దాడులు చేపట్టినట్లు తెలుస్తోంది.

# రేపే ఉపరాష్ట్రపతి ఎన్నిక

-మొదటిపేజీ తరువాయి

మద్దతు కోరిన సుదర్శన్‌రెడ్డి కూడా దేశ రాజధానికి వచ్చేశారు. తాను ఏ పార్టీ తరఫునా పోటీ చేయడం లేదని, రాజకీయాలకతీతంగా తనకు ఓటు వేయాలని ఆయన ఉభయ సభల ఎంపీలకు లేఖ రాశారు. ఈ ఎన్నికకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీ రిటర్నింగ్ అధికారిగా ఉన్నారు. పార్లమెంటు భవనంలోని వసుధలో ఎఫ్–101 గదిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు ఓట్లు లెక్కించి ఫలితం ప్రకటిస్తారు.

**ఎన్‌డీఏ వైపే మొగ్గు!**

ఉభయసభల్లో ఎన్‌డీఏకే సంఖ్యాబలం ఉంది. రెండు సభల్లో మొత్తం 788 మంది సభ్యులకు గాను ప్రస్తుతం 781 మంది (లోక్‌సభలో 542, రాజ్యసభలో 239 మంది) ఉన్నారు. ఎన్‌డీఏకి 425 మంది, ఇండీ కూటమికి 311 మంది, ఇతర ప్రతిపక్షాలకు 45 మంది సభ్యులున్నారు. ఇతర ప్రతిపక్షాల్లో వైసీపీ (11).. ఎన్‌డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది. బీజేడీ (7) మద్దతు కోసం ఆ పార్టీ అధినేత, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌కు ప్రధాని మోదీ స్వయంగా ఫోన్ చేశారు. సరైన సమయంలో తమ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని బీఆర్ఎస్ ఎంపీ కె.సురేశ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. ఈ పార్టీకి రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు. శిరోమణి అకాలీదళ్ వంటి ఏక సభ్య పార్టీలు, స్వతంత్రులు ఎటు మొగ్గుతారో చూడాల్సి ఉంది. రహస్య బ్యాలెట్ విధానంలో పోలింగ్ జరుగనున్నందున.. అధికార కూటమి నుంచి సుదర్శన్‌రెడ్డికి క్రాస్‌ఓటింగ్ జరుగుతుందని కాంగ్రెస్ ఆశాభావంతో ఉంది. అటు బీజేపీ కూడా.. తమిళనాడు ఎంపీల్లో కొందరు తమ రాష్ట్రానికే చెందిన రాధాకృష్ణన్ వైపు మొగ్గుచూపుతారని అంచనా వేస్తోంది. దళిత, ఆదివాసీ ఎంపీలందరూ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికే మద్దతివ్వాలని తమిళనాడుకు చెందిన వీసీకే ఎంపీ తిరుమావళవన్ ఒక లేఖలో పిలుపిచ్చారు. ఆయన పార్టీకి లోక్‌సభలో ఇద్దరు సభ్యులున్నారు.

**గతంలో ఎవరికెన్ని..?**

2002 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి భైరాన్‌సింగ్ షెకావత్‌కు 454 ఓట్లు రాగా.. ఆయనపై బరిలోకి దిగిన కాంగ్రెస్ సీనియర్ నేత సుశీల్‌కుమార్ షిండేకు 302 ఓట్లు వచ్చాయి. వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనప్పుడు 516 ఓట్లు సాధించగా.. ప్రత్యర్థి గోపాలకృష్ణ గాంధీకి కేవలం 244 ఓట్లు వచ్చాయి. 2022 ఎన్నికల్లో జగదీప్ ధన్‌ఖడ్‌కు 520 ఓట్లు వచ్చాయి. విపక్షాల ఐక్య అభ్యర్థి మార్గరెట్ ఆల్వా కేవలం 182 ఓట్లు సాధించారు. ఈసారి ఎన్‌డీఏ అభ్యర్థికి 500 ఓట్లలోపే వచ్చే అవకాశాలున్నాయి. ప్రతిపక్షాలు తమకు ఉన్న మొత్తం 324 ఓట్లు సాధించినప్పటికీ.. అన్ని ఎక్కువ ఓట్లు పొంది ఓడిపోవడం ఇదే మొదటిసారి అవుతుంది.


**చెల్లని ఓట్లపై బెంగ..**

చెల్లని ఓట్లపై రెండు కూటముల్లో ఆందోళన నెలకొంది. 2022లో 15 మంది ఎంపీల ఓట్లు చెల్లకపోవడమే దీనికి కారణం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంపీలకు కూడా ఓటు వేయడం రాకపోతే ఎలాగని ఉభయ కూటముల నేతలు తలలు పట్టుకుంటున్నారు. ఎంపీలు తమ ఓటింగ్ ప్రాధాన్యాలను అక్షరాల్లో కాకుండా అంకెల ద్వారా సూచించాలని.. కానీ కొందరు అది గ్రహించలేకపోతున్నారని వారు చెబుతున్నారు. అంతేగాక.. ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిర్దిష్ట పెన్నులతోనే వారు తమ ప్రాధాన్యాలను తెలుపవలసి ఉంటుంది. మరే ఇతర పెన్నులు వాడినా ఓటు చెల్లదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రతి 15 మంది పార్టీ ఎంపీలకు ఒక సమన్వయకర్తను నియమించింది. ప్రతిపక్ష సభ్యులను సమన్వయపరిచేందుకు ప్రత్యేక బృందాలను మోహరించింది.

**వెనుక వరుసలో మోదీ**

ప్రధాని మోదీ వర్క్‌షాప్‌లో వెనుక వరుసలో ఉన్న ఎంపీలతో పాటు కూర్చోవడం విశేషం. ఆయన్ను ఈ సందర్భంగా బీజేపీ ఎంపీలు సత్కరించారు. పేద, మధ్యతరగతికి భారీ ఊరట కల్పించేలా జీఎసటీ 2.0 సంస్కరణలు తెచ్చినందుకు ప్రశంసలు కురిపించారు. సవరించిన జీఎసటీ దసరా నవరాత్రుల తొలి రోజైన ఈ నెల 22 నుంచి అమల్లోకి రానున్న సంగతి తెలిసిందే. '2027నాటికి అభివృద్ధి భారతం', సామాజిక మాధ్యమాలను ఎంపీలు సమర్థంగా వినియోగించుకోవడం' అనే అంశాలపై ఎంపీలు ఉదయం చర్చించారు. మధ్యాహ్నం వారంతా వివిధ కమిటీలుగా ఏర్పడి.. వ్యవసాయం, రక్షణ, ఇంధన, విద్య,రైల్వే, రవాణా శాఖలపై చర్చించారు. సోమవారం పూర్తిగా ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్‌లో శిక్షణపైనే వర్క్‌షాప్ దృష్టి కేంద్రీకరిస్తుంది.

## దేశంపై ప్రేమ ఉంటే నన్ను గెలిపించండి



న్యూఢిల్లీ

దేశం పట్ల ప్రేమ ఉంటే తనను ఉప రాష్ట్రపతిగా గెలిపించాలని ఇండియా కూటమి తరఫున బరిలో నిలిచిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి.. పార్లమెంటు సభ్యులను కోరారు. తాను వ్యక్తిగా మద్దతు కోరడం లేదని, సర్వసత్తాక ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా భారతదేశ విలువలను గౌరవించేందుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీకీ విధేయంగా ఉండాల్సిన అవసరం లేదని, ఏ పార్టీ విప్ జారీ చేయదని తెలిపారు. రహస్య బ్యాలెట్ ప్రకారం ఓటింగ్ జరుగుతుందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికీ తమ అంతరాత్మ ప్రభోదాన్ని అనుసరించాల్సిన నైతిక బాధ్యత ఉందన్నారు. ఈ మేరకు ఉభయ సభల ఎంపీలకు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఆదివారం లేఖ రాశారు. తనను ఎన్నుకుంటే.. పార్లమెంట్ సంప్రదాయాన్ని కాపాడినట్లు, చర్చల హుందాతనాన్ని పునరుద్ధరించినట్లు అవుతుందన్నారు. తనకు ఓటు వేయడం భారతదేశ స్ఫూర్తికి ఓటు వేయడమేనని, భవిష్యత్తు తరాలు గర్వపడేలా మన రిపబ్లిక్‌ను కాపాడాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రజాస్వామిక విలువలు క్షీణిస్తున్నాయని, హక్కులు ప్రమాదంలో పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కొన్ని దశాబ్దాల పాటు ప్రజాసేవలో అనుభవం ఉన్న తనకు ప్రజాస్వామ్య తీరుతెన్నులు తెలుసునని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. తనకు అవకాశమిస్తే పార్లమెంటరీ సంప్రదాయాలను నిష్పాక్షికంగా, హుందాగా పరిరక్షిస్తానని హామీ ఇచ్చారు. తాను మాజీ ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను అనుసరిస్తూ జాతీయ ప్రయోజనాలను కాపాడతానన్నారు. తక్షణ రాజకీయ ఒతిళ్లకు లోను కాకుండా.. సమాఖ్య స్ఫూర్తిని పరిరక్షిస్తానని, నిబంధనల్ని అమలు చేయడంతోనే సరిపెట్టుకోకుండా చర్చల పవిత్రతను కాపాడుతానని హామీ ఇచ్చారు.

## 'మోదీజీ దేశం మొత్తం మీ వెనకే ఉంది

న్యూఢిల్లీ



'మోదీజీ..ట్రంప్‌కు మీ దమ్మేంటో చూపించండి. యావత్‌దేశం మొత్తం మీ వెంట ఉంది'అంటూ ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్.. ప్రధాని నరేంద్ర మోదిని ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ ట్రంప్‌కు మీ దమ్మేంటో చూపించండి. దేశం మొత్తం మీ వెనుక ఉంది. అమెరికా మన ఎగుమతులపై 50 శాతం సుంకం విధిస్తోంది. మీరు అమెరికా దిగుమతులపై 75 శాతం సుంకం విధించండి. ట్రంప్ తలవంచుతాడో లేదో చూడండి'అని అన్నారు. ఈ సందర్భంగా..కేంద్ర ప్రభుత్వం ఇటీవల అమెరికా పత్తి దిగుమతులపై 11 శాతం సుంకం మినహాయింపు ఇచ్చిన నిర్ణయాన్ని కేజ్రీవాల్ తీవ్రంగా విమర్శించారు. అమెరికా పత్తి దిగుమతి వల్ల మన రైతులకు మార్కెట్‌లో రూ.900 కన్నా తక్కువ ధర వస్తుంది. అమెరికా రైతులు ధనవంతులు అవుతారు, గుజరాత్ రైతులు బీదవుతారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి పంట చేతికొచ్చే సమయం అక్టోబర్–నవంబర్‌లో ఉండటంతో మార్కెట్ లేకపోవడం వల్ల రైతులు అప్పుల బారిన పడతారని, చివరికి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందన్నారు. రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయడానికి అప్పులు తీసుకున్నారు. ఇప్పుడు వారు అప్పు ఎలా తీర్చాలి?'అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ట్రంప్ ప్రభుత్వానికి దాసోహమైందని ఆరోపించిన కేజ్రీవాల్ .. ట్రంప్‌కు మోదీ తలవంచారు. ట్రంప్ 50 శాతం సుంకం విధించారు. మోదీ 100 శాతం సుంకం విధించాలని సూచించారు.

## ఉపరాష్ట్రపతికి రెగ్యులర్ వేతనం లేదు




న్యూఢిల్లీ

భారత ఉపరాష్ట్రపతికి వేతన సదుపాయం లేదు. అయితే రాజ్యసభ చైర్మన్‌గా మాత్రం ఆయనకు నెలకు రూ.4 లక్షల జీతం లభిస్తుంది. దీనితో పాటు ఉచిత వసతి, వైద్య సదుపాయం.. రైళ్లు, విమానాల్లో ప్రయాణం, సిబ్బంది, వ్యక్తిగత భద్రత, మొబైల్ ఫోన్, ల్యాండ్‌ఫోన్ మొదలైన ప్రయోజనాలు అందుతాయి. పార్లమెంటు అధికారుల వేతనాలు, భత్యాల చట్టం (1953) ప్రకారం ఉపరాష్ట్రపతికి నిర్దిష్ట వేతనం ఇవ్వాలన్న నిబంధనేదీ లేదని.. రాజ్యసభ చైర్మన్ హోదాలో మాత్రం జీతం, ఇతర ప్రోత్సాహకాలు లభిస్తాయని అధికార వర్గాలు తెలిపాయి. పదవీవిరమణ తర్వాత నెలకు సుమారు రూ.2 లక్షలు పెన్షన్ వస్తుంది. రాజధాని ఢిల్లీలో టైప్–8 బంగళా, వ్యక్తిగత కార్యదర్శి, అదనపు వ్యక్తిగత కార్యదర్శి, వ్యక్తిగత సహాయకుడు, వైద్యుడు, నర్సింగ్ అధికారి, నలుగురు వ్యక్తిగత పరిచారకులు ఉంటారు. మాజీ ఉపరాష్ట్రపతి మరణిస్తే అతడి/ఆమె భార్య/భర్తకు జీవితాంతం టైప్–7 నివాసం ఇస్తారు. పదవీకాలం ఇంకా రెండేళ్లు ఉన్నప్పటికీ జగ్‌దీప్ ధన్‌ఖడ్ జూలై 21న ఆకస్మికంగా రాజీనామా చేయడంతో ఉపరాష్ట్రపతి పదవికి మంగళవారం ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ధన్‌ఖడ్ గతంలో 1993–98 మధ్య రాజస్థాన్ ఎమ్మెల్యేగా పనిచేశారు. 2019 జూలై వరకు మాజీ శాసనసభ్యుడిగా పెన్షన్ అందుకున్నారు. ఆ ఏడాది పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా నియమితులు కావడంతో పెన్షన్ నిలిచిపోయింది. 2019–22 నడుమ గవర్నర్‌గా మూడేళ్లు పనిచేసిన ఆయన.. 2022లో ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. ఇప్పుడు రాజీనామా తర్వాత మాజీ ఎమ్మెల్యే పెన్షన్‌కు దరఖాస్తు చేసుకున్నారు.

# అంబేద్కర్ యూత్ అసోసియేషన్ విఘ్నేశ్వరుని లడ్డు వేలం పాటల విజేతలు..

మాదాపూర్ ప్రభాత సూర్య : శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని రామచంద్రపురం పరిధిలోని అంబేద్కర్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కొలువైన గణనాధుని వద్ద నిత్య పూజలు అందుకున్న లడ్డూ ప్రసాదం ల వేలం పాటలు పోటా పోటీగా నడిచాయి స్వామి వారి మొదటి పెద్ద లడ్డూ ను షామ్లెట్ నర్సింగ్ 45000/- ల కు దక్కించుకున్నారు. రెండవ లడ్డూ కొంపల్లి నాగరాజు 36,500/-ల కు దక్కించుకున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులు నిర్వహించిన లక్కీ డ్రా లో డప్పు ప్రణయ్ లడ్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం విఘ్నేశ్వర స్వామి నవరాత్రుల మహోత్సవం ను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలియ జేశారు. స్వామి వారి లడ్డూ ప్రసాదం ను దక్కించుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు విఘ్నాలు తొలగించి విజయాలు సాధించేలా స్వామీ వారి కృపా కటాక్షముల ఉండాలని



ఆకాంక్షించారు. వారికి శాలువా లతో సత్కరించి అభినందనలు తెలిపారు. వేలంపాట పాడి తీసుకున్నారు. వారిని కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించి, స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల వారి కుటుంబ సభ్యులకు ఉండాలి అని



ఆకాంక్షించారు.

## శ్రీకృష్ణ యాదవ సంఘం కమిటీ ఏకగ్రీవం ఎన్నిక

అధ్యక్షుడు భగవంతు యాదవ్



**పెబ్బేరు. సెప్టెంబర్ 7 (ప్రభాత సూర్య)** శ్రీకృష్ణయాదవ సంఘం పెబ్బేరు మండల అధ్యక్షుడిగా భగవంతు యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పెబ్బేరు పట్టణంలో జరిగిన సమావేశంలో సంఘం కార్యవర్గం ఏకగ్రావంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా జుర్రు గోవిందు యాదవ్,గుడిసె మహేష్ యాదవ్,పెద్ద కథలయ్య యాదవ్,చింతల రామకృష్ణ యాదవ్,జుర్రు వెంకటేష్ యాదవ్,బత్తుల బుచ్చన్న యాదవ్,ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్ యాదవ్,కోశాధికారిగా మేకల ఎల్ల స్వామి,సహాయ కార్యదర్శులుగా తొండ సురేష్,మేకల వెంకటస్వామి యాదవ్,తొండగట్టు యాదవ్, కురువ మల్లయ్య యాదవ్,ప్రచార కార్యదర్శిగా తొండ రమేష్ యాదవ్,కార్యదర్శులుగా బత్తుల రాజు యాదవ్,అరికి చౌదయ్య యాదవ్,చింతల సురేష్ యాదవ్,అర్కి జంపన్న యాదవ్, మేకల రఘువీర్ యాదవ్,తొండ బీరయ్య యాదవ్, చింతల రాజా రమేష్ యాదవ్, బత్తుల ఆనంద్ యాదవ్,కురుమన్న యాదవ్, ప్రధాన పూజారిగా పూజారి చంద్రయ్యను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు భగవంతు యాదవ్ మాట్లాడుతూ కుల బంధువులందరికీ అభివృద్ధిలో నేను ముందు ఉండి ఏ సమస్య వచ్చినా ఆదుకోవడానికి పాటుపడతానని. ప్రభుత్వం తరఫున మన కుల బంధువులందరికీ ఏ లోన్లు వచ్చినా నా సహకారంతో ప్రతి ఒక్క సభ్యునికి ముందుండి పోరాడుతానని ఆయన తెలిపారు.మండల స్థాయిలో యాదవ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## గణనాధుని లడ్డును దక్కించుకున్న కిట్టు నేత

**గండిపేట్, : సూర్య ప్రతినిధి** గణనాధుని ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని లడ్డును కిట్టు నేత ఆకాంక్షించారు. గణనాధుని నిమజ్జనాన్ని పురస్కరించుకొని మైలార్ దేవ్ పల్లి డివిజన్ శివాజీ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని లడ్డు వేలంపాటలో రూ.1.32 లక్షలకు కిట్టు నేత లడ్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కిట్టు మాట్లాడుతూ.. గణనాధుని మహా ప్రసాదాన్ని వేలంపాటలో దక్కించుకొని సంతోషంగా ఉందన్నారు. ఆ గణనాధుని కరుణకటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ శివాజీ యూత్ కమిటీ సభ్యులు కళ్లెం లక్ష్మా రెడ్డి, సుధాకర్



రెడ్డి, ప్రదీప్, సతీష్ రెడ్డి, ప్రవీణ్, బబ్లులు, కోట పవన్ కుమార్ నేత, బోనకుర్తి రాము నేత, సురేష్ పాల్గొన్నారు......

## శ్రీ సాయి గణేష్ యూత్ అసోసియేషన్ విఘ్నేశ్వరుని లడ్డు వేలం పాటల విజేతలు..

మాదాపూర్ ప్రభాత సూర్య : మాదాపూర్ డివిజన్ పరిధిలోని సైబర్ హిల్స్ లో ని పరిధిలోని శ్రీ సాయి గణేష్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కొలువైన గణనాధుని వద్ద నిత్య పూజలు అందుకున్న లడ్డూ ప్రసాదం ల వేలం పాటలు పోటా పోటీగా నడిచాయి స్వామి వారి లడ్డూ ను శివ పాలమూరు (డైరెక్టర్ ) 62000/- ల కు దక్కించుకున్నారు. . ఈ సందర్భంగా శ్రీ సాయి గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం విఘ్నేశ్వర స్వామి నవరాత్రుల మహోత్సవం ను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలియ జేశారు. స్వామి వారి లడ్డూ ప్రసాదం ను దక్కించుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు విఘ్నాలు తొలగించి విజయాలు సాధించేలా స్వామీ వారి కృపా కటాక్షముల ఉండాలని ఆకాంక్షించారు. వారికి శాలువా లతో సత్కరించి అభినందనలు తెలిపారు. వేలంపాట పాడి



తీసుకున్నారు. వారిని కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించి, స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల వారి కుటుంబ సభ్యులకు ఉండాలి అని ఆకాంక్షించారు.

## రేపు సెప్టెంబర్ 8న చలో నల్గొండ కలెక్టరేట్ ముట్టడి: ముదిగొండ రమేష్ మాదిగ

మర్రిగూడ మండల్ అధ్యక్షులు లి





**మర్రిగూడ సెప్టెంబర్ 7 (ప్రభాత సూర్య)** గౌరవ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000కు పెంచాలని వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు చేనేత గీత బీడీ కార్మికులు చేయూత పెన్షన్ దారుల పెన్షన్ 2000 నుంచి 4000 పెంచాలని డిమాండ్ చేస్తూ రేపు అనగా సోమవారం 08 09 2025 రోజున ఉదయం 10 గంటలకు నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయడానికి మునుగోడు నియోజకవర్గం నుంచి , మీఖీ, మీస్రా, మండల గ్రామాల అనుబంధ సంఘాల నాయకులు భారీగా నల్గొండ కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయగలరని మా మనవి..?? బి ముదిగొండ రమేష్ మాదిగ మర్రిగూడ మండల్ అధ్యక్షులు

## పోచమ్మ గుడి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన దంటిక అశోక్ యాదవ్



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 07( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా రుద్రవెల్లి గ్రామం, బీబీనగర్ మండలంలోని పోచమ్మ గుడి నూతన నిర్మాణానికి సంస్థాన్ నారాయణపురం మండలం మహ్మదాబాద్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ సంయుక్త కార్యదర్శి దంటిగా అశోక్ యాదవ్ 10,177 రూపాయల ఆర్థిక సహాయాన్ని రుద్రవెల్లి గ్రామ పోచమ్మ గుడి కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ నిర్మాణానికి నా వంతుగా సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి గ్రామాలలో పురాతన దేవాలయాలను నిర్మాణం చేయడానికి నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న.. ఎమ్మెల్యే




**పెబ్బేరు సెప్టెంబర్ 7 (ప్రభాత సూర్య)** పెబ్బేరు మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు సోమవారం రోజున వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ప్రారంభిస్తారని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాముల యాదవ్ తెలియజేశారు, ఆయన మాట్లాడుతూ ఉదయం 11:00 గంటలకు పెబ్బేరు మండలం కంచిరావుపల్లి తండాలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తారు. 12:00 గంటలకు పెబ్బేరు మండల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అదనపు గదులు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. ఉదయం 12:15 గంటలకు పెబ్బేరు మండల కేంద్రంలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12: 30 గంటలకు పెబ్బేరు పట్టణంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ప్రారంభిస్తారు మధ్యాహ్నం: 1 00 గంటకు, పాత సుగూరు జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలను సందర్శించిన అనంతరం,హైమాస్ట్ లైట్ ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 1: 30 గంటకు పెబ్బేరు మండలం కొత్తసూగూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేస్తారు. మధ్యాహ్నం 2:00 గంటలకు పెంచికలపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మెను ఆవిష్కరిస్తారు. కావున ఇట్టి కార్యక్రమానికి ప్రజా ప్రాతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరినారు.

## హయత్‌నగర్‌లో మహాగణపతి లడ్డూ వేలం ఘనంగా



**హయత్‌నగర్ ( ప్రభాత సూర్య):** సూర్యనగర్ కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో శనివారం జరిగిన మహాగణపతి లడ్డూ ప్రసాదం వేలంపాట విశేష ఆకర్షణగా నిలిచింది. భక్తులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి శ్రద్ధలతో గణనాథుడి ఆశీస్సులు అందుకున్నారు. ఈ వేలంలో కాలనీ అధ్యక్షులు ఐతగొని యాదగిరి గౌడ్, వాణి దంపతులు పోటీ పడి లడ్డూను కైవసం చేసుకున్నారు. గణపతి ఆశీస్సులతో తమ కుటుంబం, కాలనీ అభివృద్ధి, సమాజ శ్రేయస్సు కోసం ఈ ప్రసాదాన్ని తీసుకోవడం సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. వేలంపాట సందర్భంగా కాలనీ కమిటీ సభ్యులు, స్థానికులు, భక్తులు గణపతి నామస్మరణతో ఉత్సాహంగా పాల్గొన్నారు. డప్పులు, హారతులతో జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగి, భక్తులను ఆకట్టుకుంది.

## శివాజీ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**చౌటుప్పల్.సెప్టెంబర్ 7. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి గాంధీ పార్క్ ఆవరణలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద వినాయకునికి చివరి రోజు ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చౌటుప్పల్ పురవీధుల గుండా వినాయక శోభయాత్రను నిర్వహించి అనంతరం నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ కమిటీ అధ్యక్షుడు గుజ్జుల సురేందర్ రెడ్డి, వినాయక ఉత్సా కమిటీ అధ్యక్షులు బత్తుల శ్రీశైలం గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీనివాసరెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేష్ గౌడ్, మంచికంటే భాస్కర్ గుప్తా, డాకోజీ లక్ష్మీనారాయణ, తాడూరి పరమేష్, రామాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి,ఊడుగు వెంకటేష్ గౌడ్,కాసుల వెంకటేశం,రాజాపేట అశోక్ గౌడ్,డాక్టర్ మంచికంటే వెంకటేశ్వర్లు,కాట్రగడ్డ శ్రీనివాస్,పోలోజు భాస్కరాచారి,బొడ్డు రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మొరం తవ్వుతున్న వాహనాలను పట్టుకున్న గ్రామస్థులు

**లక్ష్మణ చంద:** నిర్మల్ జిల్లా లక్ష్మణచంద మండలం పారుపెల్లి గ్రామంలో అక్రమంగా మొరం తవ్వకాలు జరుపుతున్న తరలిస్తున్న వాహనాలను గ్రామస్థులు పట్టుకున్నారు. గ్రామ శివారులోని భీమన్న గుట్ట గోసం గుట్ట 0 లను పూర్తిగా ధ్వంసం చేస్తున్నారని ఆరోపిస్తూ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పారుపెల్లి గ్రామాన్ని ఆనుకొని ఉన్న భీమన్న గుట్ట , గోసం గుట్టలను రెవెన్యూ అధికారుల సహాయంతో ఇతర గ్రామస్థులు అక్రమంగా పట్టాలు చేసుకున్నారని ఆరోపించారు. ఈ గుట్టలలో అక్రమంగా మొరం తవ్వకాలు జరుపుతున్నారని పేర్కొన్నారు. అక్రమ దందా చేస్తున్న వారికి అధికారులు సహకరిస్తున్నారని ఆరోపించారు . గతంలో అనేకసార్లు తహసీల్దార్‌కు వినతి పత్రాలు సమర్పించినా పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. శనివారం భీముని గుట్ట సమీపంలో అక్రమ మొరంతవ్వకలు జరుగుతున్నాయని తెలుసుకున్న గ్రామస్థులు సంఘటన స్థలానికి వెళ్లి అక్రమ మొరం తవ్వుతున్న జేసీబీతో పాటు రెండు ట్రాక్టర్లను పట్టుకొని గ్రామంలోనికి తీసుకువచ్చారు. అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు . జిల్లా స్థాయి అధికారులు స్పందించి విచారణ జరిపి అక్రమంగా మొరంతవ్వుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




గ్రామస్థులు పట్టుకున్న వాహనాలను వెంటనే సీజ్ చేయాలన్నారు. రెవెన్యూ అధికారులు అక్రమంగా చేసిన పట్టాలను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేందర్ యాదవ్ నాయకులు గోవర్ధన్ సాగర్ రెడ్డి, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు. లక్ష్మణ చందా మండలం పారుపల్లి శివారులో మొరం తవ్వకాల కోసం ఎవరికి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని వెల్లడించారు. పట్టుకున్న వాహనాలపై విచారణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# చిగురించే పాట ఎర్ర 'ఉపాళి'

నీ పాట సమాజాన్ని మేల్కొలిపింది
నీ పాట ఉద్యమానికి ఊపిరి అయింది
నీ కలం సమాజానికి బలం అయింది
అందుకో మా కళాకారుల ఘన నివాళులు

**గట్టుప్పల్ ప్రభాత సూర్య 7** కుల అసమానతలు అదనంగా ఆర్థిక అసమానతలు ఉన్న భారతదేశం అర్థం కావాలంటే చారిత్రకంగా, సాంస్కృతికంగా, భౌతికంగాను మాదిగత్వం నుంచి గానీ, అటు బ్రాహ్మణత్వం నుంచి గానీ మాత్రమే చూడాలి. అట్లా చూడకుంటే బోధ పడదు. నివృత్తి చేయడం సులభం కాదు. శంకిస్తే చరిత్రే కాదు. శాస్త్రీయం అని గుర్తించబడదు. ఈ పరివర్తనాత్మను పాటల్లోకి ఒంపిన ప్రయోక్త ఎర్ర ఉపాళి. 'కొలనుపాక' చారిత్రక నేపథ్యం, ప్రాముఖ్యం ఉన్న ఆధ్యాత్మిక ప్రదేశం. పదుల సంఖ్యలో ఉన్న కుల మతాలు ఒకనాడు వెల్లివిరిసిన ప్రత్యేక భూభాగం. అందులో సుప్రసిద్ధమైనది, ప్రత్యామ్నాయమైనది మాదిగల చారిత్రక మూలపురుషుడు ఆదిజాంబవంతుడి మఠం. ప్రజా పాలన, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆదిలోనే బీజం వేసిన జాంబవంతుడి భావనల ప్రభావం ఆ ప్రాంతంలో సహజంగానే ఉంటుంది అనడానికి ఈనాటికి అక్కడి ఆనవాళు తెలుపుతున్నాయి. ఆలయ నిర్వాహకులు వారసత్వంగా జాంబవ విలువల్నీ, చారిత్రక ప్రశస్తిని బ్రతికిస్తూ, కాపాడుతూ రావడం నేటికీ ప్రత్యక్ష ఆధారాలు. జాంబవంతుడి చారిత్రక నేపథ్యం గల కొలనుపాకకు అత్యంత సమీపంలో ఉన్న రాఘవపురంలో ఎర్ర ఉపాళి నేనే జన్మించారు. ఎర్ర ఉపాళి నేనే అసలు పేరు ఎర్ర ఉప్పలయ్య. మానవ విలువల కేంద్రంగా ఉన్న బౌద్ధం ప్రభావం వలన ఉప్పలయ్య ఉపాళిగా మారిపోయాడు. ఎర్ర సుక్కమ్మ – ఎర్ర సిద్దయ్య దంపతులకు1972 సెప్టెంబర్ 7న రాఘవపురం గ్రామం ఆలేరు మండలం యాదాద్రి భువనగిరి (పూర్వపు ఉమ్మడి నల్లగొండ) జిల్లాలో జన్మించారు. ప్రాథమిక విద్య మాత్రమే అభ్యసించారు. జాంబవంతుడి చరిత్రను గంటల తరబడి చెప్పడం అలవర్చుకున్నాడు. మూలవాసుల చరిత్రలను చెప్పడం అలవాటుగా మార్చుకున్నాడు. ఈ చారిత్రక, సాంస్కృతిక నేపథ్య ప్రభావంతో పాటలను అల్లిన ఉపాళి పాటగాడిగా ప్రజలకు చేరువయ్యాడు. మహావాగ్గేయకారుడిగా సాహిత్య నివాసాన్ని చిరునామాగా ధరించాడు. చారిత్రక మూలాలను గాయపడ్డ తన మాదిగ, మహాజన జాతి ఆత్మకు మొలాంగా అందించిన మహాకవి ఎర్ర ఉపాళి.మూలవాసుల మూలసూత్రాన్ని పాటకు ప్రసాదించి, ప్రతిపాదించిన మాష్టార్జీ తరువాత మా ఎరుకన పాటతో మనువుతో యుద్ధం జేసింది స్థిరంగా ఎర్ర ఉపాళియే. రేపటి తరానికి ప్రత్యామ్నాయ పాటకు యుద్ధం నేర్పిన చారిత్రక ఆధారం ఎర్ర ఉపాళి. "నిశబ్దాల అవనిలోన శబ్ధం పుట్టించినోన్ని దశాబ్ధాలుగా శ్రమకు శ్రీకారం చుట్టినోన్ని జంబూ ద్వీపన్నేలి కీర్తిని అంబరాన చాటినోన్ని... మాదిగోన్ని మహా ఆదివాన్ని – ఆదిలోన ఈ దేశాన్నేలినోన్ని" పాటతో ప్రత్యామ్నాయ సాంస్కృతిక వైభవాన్ని, వారసత్వాన్ని తెలుగు నేలకు అందించిన తాత్వికుడు ఎర్ర ఉపాళి. జాంబవుడేలిన జంబూ ద్వీప రాజ ధర్మాగ్రహాన్ని ప్రకటించాడు ఎర్ర ఉపాళి. బుద్ధుడు, సంత్ రవిదాస్, పూలే, అంబేడ్కర్, జగ్జీవన్ రామ్, కాన్షీరామ్ అందించిన స్ఫూర్తి, సామాజిక – సంఘ పరివర్తనా దృక్పథం ఎర్ర ఉపాళి పాటలకు ప్రధాన భూమికలయ్యాయి. ఉపాళి పాటకు తిరుగులేని ఝరీ ప్రవాహ తీవ్రతను అందించాయి. కొంగ్రొత్త ఒరవడిని సృష్టించే ప్రేరణాలయ్యాయి. వీరన్న అందించిన వర్గ – కుల సిద్ధాంత చైతన్యం మరిన్ని లోతుల్నీ అవగతం చేసింది. దండోరా ఉద్యమం సమతా విలువల్నీ నూరిపోసింది. మాదిగ మహావాగ్గేయకారుడిగా ఎలుగెత్తి నిలిచేలా ఆలంబన య్యింది. దండోరా ఉద్యమ ప్రస్థానంలో సాంస్కృతిక చింతనని దూరం చేసిన చకోరపక్షి ఎర్ర ఉపాళి. ఉపాళి మీటిన అక్షరాలు పల్లవులైనాయి. పాటలై పోటెత్తాయి. దండోరా, బహుజన, మహాజన సభల్లో సింహానాదాలైనాయి. పాట ఆయుధంగా ధరించి "మాదిగ జాతే నాదిరా – మము మించిన నీతే లేదురా బ్రాహ్మణ జాతే నీదిరా మిము మించిన బ్రష్టులే లేరురా" "ఓ సంపన్న మాలలారా వెన్నుపోటు మానుకొండిరా – మా వాటా పొందెకాడా మీ పోటి బుద్ధి మానుకొండిరా" అని అంతరాల నీతిపై యుద్ధం ప్రకటించి, మినహాయింపులివ్వకుండా యుద్ధభూమిలో యుద్ధ సన్నహాలు చేయడం ఉపాళి యుద్ధ నీతి. ఇది మరే వాగ్గేయకారుడికి సాధ్యపడలేదనే చెప్పాలి. "మనువా నువ్ మల్ల జన్మెత్తరా – నా మాదిగ శక్తేందో చూపిస్తరా" ఖ్యాతి గల జాతి పనిముట్టుగా ఉండకూడదనే యివురాన్ని మాదిగ జాతికి అంకితం చేశాడు. బ్రాహ్మణిజంపై చిటిక కోలాను విసిరి తిరుగుబాటు దరువుల్నీ కురిపించాడు."మాదిగ మహావీరులారా ఆది జాంబవుని వారసులారా" అంటూ జాంబవంతుడి సరసన మాత్రమే మాదిగ అమరుల చూడదలచిన స్వాప్నికుడు ఎర్ర ఉపాళి. మాదిగల దృష్టిని మూలాల చెంతకు నడిపించిన పాటల మాంత్రికుడు ఎర్ర ఉపాళి. పాటలకు ప్రయోగశక్తిని జీవికగా అందించటంలో కలం పట్టిన శక్తిశాలి ఉపాళి. పాటకు అశు రూప వారసత్వాన్ని పట్టంకట్టటంలో సాటిలేని మేటి ఎర్ర ఉపాళి. అలరించటంతో పాటు ఆలోచింపజేయటం స్పష్టమైన వైఖరి పట్ల ఆత్మవిశ్వాసం నింపటం ఉపాళి గుణశీలతకు తార్కాణం. పాటకు పురమాయింపులు నేర్పాలని తహతహలాడని పాటల తండ్రి ఎర్ర ఉపాళి. ఉపాళి మెప్పుకోసం పాట రాయలేదు. మెప్పుదండెంకి వేలాడబడి కలం ఎత్తిన కవి అసలే కాదు. పంతాలకు పోయి పాటలల్లిన కవి కానేకాదు. నిఖార్సైన సామాజిక జీవన చిత్రణ ఆయన పాటల్లో మెండు. వాస్తవానికి దగ్గరగా కలాన్ని గళాన్ని వినిపించారు. అవార్డుల వైపు, రివార్డుల వైపు గల రివర్స్ గేర్ ప్రమాదాలను గ్రహించే ప్రాపంచిక దృక్పథాన్ని సాహితీ లోకానికి అందించినవాడు ఎర్ర ఉపాళి. కాలం చేయిస్తున్న అనైతిక బతుకు వేటాల్నీ తన దరిదాపుల్లోకి రానియ్యని దండి ధైర్యం గల కట్టుబడ్డ కవి. లోపలి, లోలోపలి లౌక్యపుటొంపదాలకి ససేమిరా అన్నాడు. అట్లాగనీ తన బతుకు నావకి ఒక భరోసాని సాధించటంలో విఫలం చెందాడనే చెప్పాలి. ఎర్ర ఉపాళి 10 అక్టోబర్ 2019న నిర్యాణం చెందే నాటికి ఆరోగ్యం క్షీణించి తీవ్ర నిరాశతో ఉన్నాడు. చెదిరిపోని నవ్వుని ముఖాన ధరించిన ఉపాళి పేదరికాన్ని ఆభరణంగా ధరించి కడుపేదవాడిగా కలత చెందాడు. కళల మాగానం తెలంగాణం. అట్లాంటి సారవంతమైన ఈ తెలుగు నేలన కవి నిరాశ చెందని కాలం వెల్లివిరియాలని ఆకాంక్ష. ఉపాళికి కలిగిన నిరాశ మరే వాగ్గేయకారుడికి కలగకూడదు. అందుకు ఎదురు చూపులు ఏమాత్రం సంబంధం లేని పరిష్కారం. స్వీయ విచక్షణే మార్గం. కారణానికి నిందలు కారకాలు కావనేదే వాస్తవం. పూర్తి పరిష్కారం పరోపకారంలో లేదు. ఉండదు. ఎరిగి ఎదగాల్సిందే. స్వీయా బతుకు బతకాల్సిందే. బతికి నిలవాల్సిందే. అదే జీవన తత్త్వం. సత్యం. సారాంశం. రాజ్యాంగ బద్ధంగా ప్రజలచే ఎన్నుకోబడిన రాజ్యంలో




రావాల్సిన హక్కుల్ని పొందాల్సిన అవసరాన్ని గుర్తించాల్సిన సందర్భం విస్మరించలేనిది. నిర్లక్ష్యం చేయడం తగదనే సత్యాన్ని గ్రహించాలి. కమ్యూనిస్టు భావజాలం యొక్క ప్రభావం ఇక్కడి సాహితీ సమూహాల్లో అధికం. ఆ దృక్పథం నుండే ప్రతిదీ వ్యక్తం చేయడం అలవాటైన వాటం. అదే వాటం గమనించని, విస్మరించిన సందర్భాలనేకం. సందర్భోచితంగా... కమ్యూనిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో రాజ్యాంగ బద్ధంగా ప్రజలచే ఎన్నుకోబడిన రాజ్యంలో పదవుల్నీ, గౌరవాల్నీ పొందుతున్న ఆ పాటి దృక్పథం గలవారే ఇక్కడికి వచ్చే సరికి రాజ్యం అనీ – రాజ్యానికి లొంగుబాట్లనీ అర్థం పర్థం లేని విధంగా సత్కరించి సర్వనాశనానికి పూనుకుంటున్నారు. కమ్యూనిస్టు భావజాలం నుండి కళా, సాహిత్య రంగాలలో ఎదిగివచ్చిన వారు అధికం. ఈ పరంపరలో ఇక్కడి మాదిగ ఉద్యమకారులు, వాగ్గేయకారులు, రచయితలు, మేధావులు, విద్యార్థులు 'త్యాగం' దృక్పథంకి పూర్తిగా న్యాయం చేసినప్పటికీ నామమాత్రపు గుర్తింపు కార్డులు మాత్రమే పొందడం బాధాకరం. ఇక్కడ ఏ ఉద్యమానికి మినహాయింపు లేదనే చెప్పాలి. ఉద్యమానికి ఇచ్చే గౌరవం, సమయంలో కొంత భాగాన్ని జీవితానికి ఇవ్వాల్సిన బాధ్యతని ఎవరికి వారుగా తమకు తాముగా కాలరాయకూడదనే సోయితో బతకాలనే యివురాన్ని చెప్పాలి. లేకపోతే ఉపాళి లాంటి మరెన్నో కలాలు, గళాలు ఆరిపోయే ప్రమాదం ఉన్నది. ఉద్యమానికి ఊపిరి పోయడం అంటే తమ ఊపిరి తీసుకోవడం అనే నీతి దిక్కుమాలిన నీతి.ఉపాళి పాటలు "పల్లె గొంతుల పాట" పాటల పుస్తకం రూపంలో వచ్చాయి. "మాదిగ జాతి పోరాట పాట" పేరుతో ఆడియో రూపంలో వచ్చాయి. దండోరా ఉద్యమానికి సాంస్కృతిక జవసత్వాలు అందించాయి ఉపాళి పాటలు. తెలంగాణ ఉద్యమంలో ఉపాళి ధూం ధాం నిర్మాణంలో కీలకపాత్ర పోషించాడు. ఆయన కలం నుండి జాలువారిన సామాజిక గీతాలను పుస్తక రూపంలో, ఆడియో రూపంలో తేవాల్సిన బాధ్యత మనందరిది.

# తగ్గుతున్న బంజారాల ప్రాతినిధ్యం

తెలంగాణలో 31.78 లక్షల మంది (9.08 శాతం) గిరిజనులున్నారు. మొత్తం గిరిజనుల్లో బంజారాలు 20.44 లక్షల మంది (64.32 శాతం) ఉంటారు. 2008లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజన తర్వాత తెలంగాణలో ఎస్టీ రిజర్వ్‌డ్ సీట్లు లోక్‌సభ స్థానాలు ఒకటి నుంచి రెండుకు, శాసనసభ స్థానాలు ఏడు నుంచి 12కి పెరిగాయి. దీంతో గిరిజనులకు రాజకీయంగా అవకాశాలు పెరిగాయి. అయితే, రాష్ట్రంలో 32 గిరిజన ఉప కులాలు ఉన్నప్పటికీ, బంజారాలు, ఆదివాసీలు మాత్రమే రాజకీయంగా ప్రభావం చూపుతున్నారు. గిరిజనులు ఎక్కువగా ఆదిలాబాద్, కుమ్రంభీం– ఆసిఫాబాద్, భద్రాద్రి–కొత్తగూడెం, ఖమ్మం, ములుగు, మహబూబాబాద్, వరంగల్ రూరల్, మంచిర్యాల, నాగర్‌కర్నూల్ జిల్లాలో నివసిస్తున్నారు. గిరిజనుల అక్షరాస్యత శాతం 49.5 శాతం. అయితే, 1961లో కేవలం 7.64 శాతంగా ఉన్నటువంటి అక్షరాస్యత శాతం ప్రస్తుతం 49.5 శాతానికి పెరగడం శుభపరిణామం. అయితే, ఇంకా అక్షరాస్యత శాతం పెరగవలసిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే గిరిజనులు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి అవకాశం ఏర్పడుతుంది. రాష్ట్రంలో ఆదిలాబాద్, మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గాలు, అలాగే ఆసిఫాబాద్, ఖానాపూర్, బోథ్, దేవరకొండ, డోర్నకల్, మహబూబాబాద్, ములుగు, పినపాక, ఇల్లందు, వైరా, అశ్వారావుపేట, భద్రాచలం శాసనసభ నియోజకవర్గాలు షెడ్యూల్డ్ తెగలకు రిజర్వ్ అయ్యాయి. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు శాసనసభకు మూడుసార్లు ఎన్నికలు జరుగగా ఇందులో 2014, 2018లలో బీఆర్ఎస్ అధికారం చేపట్టగా, 2023లో అనూహ్యంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. గత మూడు లోకసభ ఎన్నికల్లో మహబూబాబాద్ లోకసభ స్థానంలో బంజారాలు గెలుపొందితే, అదిలాబాద్ లోకసభ స్థానంలో ఆదివాసీ నేతలు గెలుపొందుతూ వస్తున్నారు. మహబూబాబాద్ లోకసభ నియోజకవర్గం పరిధిలో మొత్తం ఏడు శాసనసభ నియోజకవర్గాలకు గాను నర్సంపేట మినహా డోర్నకల్, మహబూబాబాద్, ములుగు, పినపాక, ఇల్లందు, భద్రాచలం శాసనసభ నియోజకవర్గాలు షెడ్యూల్డ్ తెగలకు రిజర్వ్‌డ్. ఈ ఆరు స్థానాలలో 2014, 2018లలో మూడు స్థానాలు ఆదివాసీలు, మూడు స్థానాలను బంజారాలు గెలుపొందారు.



2023లో నాలుగు శాసనసభ స్థానాల్లో ఆదివాసీలు, రెండు స్థానాల్లో బంజారాలు గెలిచారు. అయినా 2024 లోకసభ ఎన్నికల్లో మాత్రం బంజారా నేత ఎంపీగా విజయం సాధించారు. ప్రధాన రాజకీయ పార్టీలన్నీ 2014, 2019, 2024లలో మహబూబాబాద్ లోకసభ స్థానం నుంచి బంజారాలనే బరిలో నిలిపాయి. ఆదిలాబాద్ లోకసభ నియోజకవర్గ పరిధిలోని మొత్తం ఏడు శాసనసభ స్థానాల్లో సిర్పూర్, ఆదిలాబాద్, నిర్మల్, ముథోల్ జనరల్ నియోజకవర్గాలు కాగాబీ ఆసిఫాబాద్, ఖానాపూర్, బోథ్ నియోజకవర్గాలు మాత్రమే షెడ్యూల్డ్ తెగలకు రిజర్వ్ చేశారు. ఈ మూడు నియోజకవర్గాల్లో 2014, 2018లలో ఒక స్థానాన్ని కోయ, రెండు స్థానాలను బంజారా నేతలు కైవసం చేసుకున్నారు. అయితే, 2023లో రెండు శాసనసభ స్థానాల్లో ఆదివాసీలు గెలవగా, ఒక స్థానంలో బంజారా నేత గెలిచారు. ఇక్కడ ప్రధాన పార్టీలు 2014, 2019, 2024 లోకసభ ఎన్నికల్లో బంజారాలకు టికెట్ కేటాయించినప్పటికీ, ఆదివాసీ నేతలే విజయం సాధించారు. తెలంగాణలో గత మూడు పర్యాయాలు జరిగిన శాసనసభ ఎన్నికలలో షెడ్యూల్డ్ తెగలకు కేటాయించిన శాసనసభ నియోజకవర్గాలలో గెలిచిన అభ్యర్థులను ఉపకులాల వారీగా పరిశీలిస్తే, బంజారాలు, ఆదివాసీలు ఏయే నియోజకవర్గాల్లో ప్రభావం చూపుతున్నారో మనకు అర్థమవుతుంది. స్వరాష్ట్రం ఏర్పడ్డాక జరిగిన మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో ఆసిఫాబాద్, పినపాక, ఇల్లందు, అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గాల్లో ఆదివాసీ అభ్యర్థులు గెలువగా, ఖానాపూర్, బోథ్, దేవరకొండ, డోర్నకల్, మహబూబాబాద్, ములుగు, వైరా నియోజకవర్గాల్లో బంజారా అభ్యర్థులు గెలుపొందారు. ఈ ఎన్నికల్లో బంజారా కులానికి చెందినవారు ఎక్కువ సీట్లు గెలుపొందగా, ఇదే సామాజికవర్గానికి చెందిన అజ్మీరా చందూలాల్ మంత్రివర్గంలో స్థానం పొందారు. అలాగే 2018లో జరిగిన రెండవ అసెంబ్లీ ఎన్నికల్లో ఐదు నియోజకవర్గాల్లో అనగా ఆసిఫాబాద్, ములుగు, పినపాక, అశ్వారావుపేట, భద్రాచలంలో ఆదివాసీ అభ్యర్థులు గెలువగా, ఏడు నియోజకవర్గాల్లో అనగా ఖానాపూర్, బోథ్, దేవరకొండ, డోర్నకల్, మహబూబాబాద్, ఇల్లందు, వైరాల్లో బంజారా అభ్యర్థులు గెలుపొందారు. బంజారా సామాజికవర్గానికి చెందిన సత్యవతి రాథోడ్‌కు మంత్రివర్గంలో చోటు దక్కింది. ఆదివాసీ నేత రేగా కాంతారావుకు ప్రభుత్వ విప్‌గా అవకాశం దక్కింది. ఇక 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏడు నియోజకవర్గాల్లో అనగా ఆసిఫాబాద్, ఖానాపూర్, ములుగు, పినపాక, ఇల్లందు, అశ్వారావుపేట, భద్రాచలంలో ఆదివాసీలు గెలువగా, ఐదు నియోజకవర్గాల్లో అనగా బోథ్, దేవరకొండ, డోర్నకల్, మహబూబాబాద్, వైరాలో బంజారా అభ్యర్థులు గెలిచారు. ఈ ఎన్నికల్లో ఏడు నియోజకవర్గాల్లో ఆదివాసీ అభ్యర్థులు గెలువగా, అదే సామాజికవర్గానికి చెందిన ధనసరి అనసూయకు మంత్రివర్గంలో స్థానం దక్కింది. బంజారా నేత జాటోత్ రాంచందర్ నాయక్‌కు డిప్యూటీ స్పీకర్‌గా అవకాశం కల్పించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత మొదటి రెండు శాసనసభ ఎన్నికల్లో బంజారాలు ఎక్కువ స్థానాల్లో గెలుచుకోగా, మూడవ శాసనసభ ఎన్నికల్లో ఆదివాసీలు ఎక్కువ స్థానాలను గెలుచుకున్నారు. మొదటినుంచీ ఆసిఫాబాద్, పినపాక, అశ్వారావుపేట, భద్రాచలం స్థానాల్లో ఆదివాసీలు గెలుపొందుతుండ గాబీ బోథ్, దేవరకొండ,

## చ్చైనా కండబల ప్రదర్శనతో...

రెండో ప్రపంచ యుద్ధంలోనూ, జపాన్ దురాక్రమణను ప్రతిఘటించటంలోనూ విజయం సాధించి ఎనిమిది దశాబ్దాలవుతున్న సందర్భంగా బుధవారం తియనాన్మెన్ స్క్వేర్‌లో నిర్వహించిన సైనిక పరేడ్‌లో చైనా తన రక్షణ పాటవాన్ని ప్రదర్శించటం కన్నా బలప్రదర్శనకు ప్రాధాన్యమిచ్చింది. వ్యూహాత్మక అణ్వస్త్రాలు తన దగ్గరున్నాయని, ఇక రాబోయేదంతా తన యుగమేనని చాటదల్చుకున్నట్టుంది. 1949లో ప్రజా రిపబ్లిక్‌గా ఏర్పడింది మొదలు ఆ దేశం పదేళ్లపాటు ఏటా ఇలాంటి ఆర్భాటాన్ని ప్రదర్శించేది. ఎందుకో ఆ తర్వాత ఆపి, తిరిగి 1984లో పునరుద్ధరించింది. ప్రస్తుత అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఆ పరేడ్‌ను విక్టరీ డే ఉత్సవంగా మార్చారు. ఈ తరహా పరేడ్‌లకు విదేశీ అతిథుల్ని పిలవటం అందరూ పాటించే ఆనవాయితీ. అయితే చైనా ఒక్కసారి 1959లో మాత్రమే దాన్ని పాటించింది. మళ్లీ అరవై ఆరేళ్ల తర్వాత ఇన్నాళ్లకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ పాల్గొన్నారు. వారిద్దరే కాదు... చైనా సన్నిహితులుగా ముద్రపడిన ఇరాన్, పాకిస్తాన్ తదితర దేశాల నుంచి కూడా అధినేతలు హాజరయ్యారు. ఈ పరేడ్‌ల సంప్రదాయం ఎవరు మొదలెట్టారోగానీ ఇందులో ప్రదర్శించేవన్నీ మారణాయుధాలు. ఈసారి పరేడ్‌లో చైనా వంద రకాల మారణాయుధాలను ప్రదర్శించింది. యుద్ధతంత్రాన్ని సమూలంగా మార్చగల ఆయుధాలే అందులో ఎక్కువ. సంప్ర దాయ యుద్ధంలోనూ, కొత్త తరహా యుద్ధంలోనూ తమ దరిదాపుల్లోకి రాగలవారెవరూ లేరని చైనా చెప్పదల్చుకున్నట్టు స్పష్టంగా కనబడుతోంది. పొరుగునున్న తైవాన్ దురాక్రమణకు ఇదొక రిహార్సల్ కావొచ్చన్న అనుమానాలు అందరిలో ఉన్నాయి. తైవాన్ జోలికెళ్తే అమెరికా దాడికొస్తుందన్న సంశయం చైనాకుండేది. కానీ ఉక్రెయిన్‌పై కత్తిగట్టిన పుతిన్ ముందు అమెరికా, పాశ్చాత్య దేశాలు నిస్సహాయులుగా మిగిలిన వైనం చూశాక తానూ తైవాన్‌లో ఆ మాదిరి ప్రయత్నం చేయొచ్చని చైనా భావిస్తూండవచ్చు. ఈ పరేడ్ ద్వారా చైనా దాన్నే చెప్పదల్చుకుందా? పరేడ్‌లు చూసి తమ దేశం శక్తిమంతంగా తయారైందని, శత్రువులు వణుకు తున్నారని సంబరాలు చేసుకునేవారు అన్ని దేశాల్లోనూ కనబడతారు. కానీ క్షణాల్లో భూమండలాన్ని భస్మీపటలం చేయగల శక్తి తమకున్నదని చాటుకోవటంలో ఉండే ఆనందమేమిటో సామాన్యులకు అర్థం కాదు. అణ్వస్త్రాన్ని మొదటగా ఉపయోగించబోమని చైనా మొదటినుంచీ చెబుతోంది. కానీ అది ప్రదర్శించిన అణు జలాంతర్గామి తీరు చూస్తుంటే ఆత్మరక్షణ కాదు... ఎదురుదాడికి చైనా సంసిద్ధమైందన్న అభిప్రాయం కలుగుతుంది. చడీచప్పుడూ లేకుండా, అమెరికా గూఢచర్యానికి దొరకకుండా ఏ ఖండంలోని సాగర జలాల్లోనైనా దాన్ని మోహరించ వచ్చంటున్నారు. నీటి అట్టడుగున ఎంత దూరమైనా దూసుకెళ్లగల డ్రోన్లు, 2000 కిలోమీటర్ల శ్రేణిలోని విమాన వాహక నౌకలను ధ్వంసం చేయగల వైజె%–%21 హైపర్‌సోనిక్ క్షిపణి వగైరాలను పరేడ్‌లో ప్రదర్శించింది. శబ్దవేగం కన్నా పదిరెట్ల వేగం దీని సొంతం. ఉత్తర కొరియా నుంచి దక్షిణ కొరియాకు ముప్పు ముంచుకురాగలదన్న అనుమానంతో అమెరికా అతి జాగ్రత్తలు తీసుకునేది. ఇకపై దానికి జపాన్ రక్షణ బాధ్యత అదనం. ఇప్పటికే జపాన్ తీరం పొడవునా టైఫూన్, తోమహాక్, ఎస్ఎం%–%6 క్షిపణుల్ని మోహరించింది. ప్రపంచం గుర్తుపట్టలేనంతగా మారిపోతోంది. జరుగుతున్న పరిణామా లన్నీ ఉద్రిక్తతలను మరిన్ని రెట్లు పెంచేవే. చైనా పరేడ్ కూడా అటువంటిదే. ప్రపంచశాంతికి దోహదపడతామని ఒకపక్క చెబుతూ కండబలాన్ని ప్రదర్శించటం సరికాదన్న స్పృహ కూడా ఆ దేశానికి లేకపోయింది. ఆహ్వానించిన షీ జిన్‌పింగ్‌తోపాటు అతిథులుగా వచ్చిన పుతిన్, కిమ్‌లు కూడా నియంత లక్షణాలు పుణికిపుచ్చుకున్నవారు. ఎన్నికలు లేకుండానో... బూటకపు ఎన్నికల ద్వారానో అధికారంలోకొచ్చినవారు. వీరికి జనమన్నా, వారి భద్రతన్నా ఏం పట్టింపు ఉంటుంది? సుంకాల యుద్ధంలో తలమునకలై అన్నిటినీ గాలికొదిలిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్... జిన్‌పింగ్, పుతిన్‌లు ఉమ్మడిగా అమెరికాపై కుట్ర సాగిస్తున్నారని ఆరోపించారు. కనుక రాగల రోజుల్లో అమెరికా కండబల ప్రదర్శన అందరూ చూడాల్సి రావొచ్చు.

# మౌలిక సదుపాయాలు కల్పిస్తా మంచిగా చదువుకోండి

**కస్తూరిబా విద్యార్థినులకు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి భరోసా**

**62 లక్షల వ్యయంతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన**

**రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల మౌలిక వసతుల అభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తే లేదు**

**కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**





**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 07( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గంలోని నారాయణపురం మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా బాలికల పాఠశాలలో 62 లక్షల వ్యయంతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం పాఠశాల మొత్తం పరిశీలించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ... విద్యార్థినుల సంఖ్యకు సరిపడా తరగతి గదులు, డార్మెటరీ హాల్స్, బాత్రూంలు, టాయిలెట్లు, ప్లే గ్రౌండ్ లాంటి మౌలిక సదుపాయాలు ఉన్నాయా అని ఆరా తీశారు... పాఠశాలలో ఎటువంటి సమస్యలు ఉన్నాయని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు... ప్రతి తరగతి గది, డార్మెటరీ హాల్ లను పరిశీలించి... విద్యార్థినుల సంఖ్యాకు సరిపడా అదనపు తరగతి గదుల నిర్మాణం, నూతన డార్మెటరీ హాల్స్ తో పాటు 12 మంది విద్యార్థినులకు ఒక్కో టాయిలెట్, బాత్రూమ్స్ చొప్పున ఉండేలా సరిపడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కస్తూరిబా బాలికల పాఠశాల పరిసరాలని కలియ తిరుగుతూ ప్లే గ్రౌండ్ ఎలా ఉండాలి ఎటువైపు డార్మెటరీ హాల్స్ , అదనపు తరగతి గదులు ఉండాలనే అంశం పై సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.. ప్రభుత్వ విభాగానికి చెందిన ఇంజనీర్లు వేసిన ఇంజనీర్ ప్లానను పరిశీలించి.. విద్యార్థునుల భవిష్యత్తు కోసం మౌలిక సదుపాయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రెడీ చేయించి పనులు మొదలు పెడతామన్నారు. ఇప్పటికే తన వ్యక్తిగత ఇంజనీరింగ్ బృందంతో ఎటువంటి మౌలిక సదుపాయాలు అవసరం అనే విషయాలను స్వయంగా తెప్పించుకున్న ఎమ్మెల్యే ఆ వైపుగా అభివృద్ధి చేయడానికి ముందుకు వెళ్తున్నామన్నారు... రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల మౌలిక వ సతుల అభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తి లేదన్నా ఆయన ఇప్పటికే మర్రిగూడెం కస్తూరిబాలో 1 కోటి 25 లక్షల రూపాయల సొంత నిధులతో 9 అదనపు తరగతి గదులు, 30 కి పైగా బాత్రూంలు, టాయిలెట్స్ నిర్మాణం తో పాటు సరిపడా ఆట స్థలాన్ని కూడా తయారు చేసి ఇస్తున్నామని గుర్తు చేశారు... మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడానికి సాయ శక్తుల కృషి చేస్తున్నామన్నారు... ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులతోపాటు కస్తూర్బా సిబ్బంది, సంబంధిత శాఖ ఇంజనీర్ లు పాల్గొన్నారు...

# శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలో రూ. 99000 వేలకు వినాయకుడి లడ్డూను దక్కించుకున్న ప్రవీణ్ రెడ్డి

07 గండిపేట్ 02





**గండిపేట్ :సూర్యా ప్రతినిధి** వినాయక చవితి ఉత్సవాల్లో గణనాధుని చేతిలోని నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డు ( మహా ప్రసాదాన్ని ) సొంతం చేసుకుంటే తమకు శుభం కలుగుతుందని, అందుకోసమే ఈ వినాయకుడి లడ్డును పోటీపడి వేలంపాటలో దక్కించుకున్నానని ప్రవీణ్ రెడ్డి తెలిపారు. శనివారం రాత్రి శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలో జై హనుమాన్ గణేష్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని లడ్డూను ప్రవీణ్ రెడ్డి దక్కించుకున్నారు. ఈ పోటీలో పలువురు భక్తులు పాల్గొనగా రూ 99000 వేలకు ప్రవీణ్ రెడ్డి కైవసం చేసుకున్నాడు. రెండవ లడ్డును ఏ అర్జున్ రెడ్డి రూ. 43000 వేలకు వేలంపాటలో దక్కించుకున్నాడు. ఈ వినాయకుడి లడ్డును తీసుకోవడం వల్ల భోగభాగ్యాలు దక్కుతాయని భక్తుల నమ్మకం. దీంతో భక్తులు ఎంతైనా వెచ్చించి వేలంలో లడ్డూను దక్కించుకోవడానికి పోటీ పడుతుంటారు. ఈ కార్యక్రమంలో జై హనుమాన్ గణేష్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మర్రిగూడ ఏయరగ డ్లపల్లి

**యరగ డ్లపలి గ్రామంలో యువ చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ విశ్వశాంతి మహా గణపతి మహదేవుడిని దర్శించుకుని లిగౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**





**మర్రిగూడ సెప్టెంబర్ 7 (ప్రభాత సూర్య)** మర్రిగూడ మండలంలోనియరగ డ్లపల్లి గ్రామంలో యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ విఘ్నేశ్వరుడి కృప ప్రజలందరిపైనా ఉండాలని ప్రార్థించారు. ?? దేశంలో గడిచిన ఎన్నో సంవత్సరాలుగా ఎన్ని ఇబ్బందులు, కష్టాలొచ్చినా దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా బడా గణేష్ ఉత్సవాలను జరుపుతున్నారని. ..గౌరవ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు యువ చైతన్య యూత్ అసోసియేషన్ నిర్వాహకులను అభినందించారు. ?? దేశంలో ఎక్కడా లేని విధంగా గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామని చెప్పారు. భక్తుల మనోభావాలను గౌరవించే విధంగా నగరంలో పోలీసు, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, ఇతర శాఖలు తోడ్పాటును అందిస్తున్నాయని చెప్పారు. ?? అన్ని మతాలను గౌరవిస్తూ మునుగోడు నియోజకవర్గం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చెరువులు,కాలువలు తో, పాటు ఇతర ప్రాంతాల్లో ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని, ప్రజలంతా భక్తి శ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమం పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు.........?? ప్రత్యేక పూజల అనంతరం గౌరవ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సార్ గారిని,యువ చైతన్య యూత్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో సన్మానించి,తిరుమల వెంకటేశ్వర స్వామి చిత్ర పటాన్ని బహుకరించడం జరిగింది.. ??అదేవిదంగా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి గారిని, మరియు మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్, గారిని మాజీ జడ్పీటీసీ మేతరీ యాదయ్య, పాశం సురేందర్ రెడ్డి, గారిని యువ చైతన్య యూత్ అసోసియేషన్ సభ్యులు అందరూ సన్మానించడం జరిగింది... ఈ కార్యక్రమం లో మర్రిగూడ మండల కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గ్రామ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, నాయకులు, యువ చైతన్య యూత్ అస్సోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొనడం జరిగింది....

# భూమికి రైతుకు మధ్య భావోద్వేగ అనుబంధం ఉంటుంది అది విడదీయలేనిది

**భూమి అంటే వ్యవసాయం ఒక్కటే కాదు,అది ఒక స్టేటస్**

**త్రిబుల్ ఆర్ లో మునుగోడు నియోజకవర్గం రైతులే అత్యధికంగా భూములు కోల్పోతున్నారు**

**ఓ ఆర్ఆర్ నుండి, త్రిబుల్ ఆర్ మధ్య అన్ని చోట్ల సమానమైన పొడవు ఉండాలి. కానీ మునుగోడు నియోజకవర్గం వరకు వచ్చే సరికి పొడవు తగ్గింది**

**త్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా, కేంద్రమంత్రి ఘట్కరి తో మాట్లాడుతా**

**అవసరమైతే మీకు న్యాయం జరగడానికి మీతో కలిసి పోరాటం చేస్తా**

**త్రిబుల్ ఆర్ భూనిర్వాసితులతో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 07( ప్రభాత సూర్య):** ఇటీవల త్రిబుల్ ఆర్ దక్షిణ భాగం అలైన్మెంట్ ను ప్రభుత్వం సూత్రప్రాయంగా ప్రకటించిన నేపథ్యంలో మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ నుండి మొదలవుతున్న త్రిబుల్ ఆర్ దక్షిణ భాగంలో భూములు కోల్పోతున్న రైతులు స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని నారాయణపురం మండల కేంద్రంలో కలిశారు... ఓ ఆర్ ఆర్ నుండి త్రిబుల్ ఆర్ మధ్యలో ఉండాల్సిన దూరము ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా సెట్ చేశారని, చౌటుప్పల్ మునుగోడు నియోజకవర్గానికి వచ్చేసరికి ఆ రెండు రహదారుల మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి అలైన్మెంట్ ఫైనల్ చేస్తున్నారని... వేరే చోట ఎంత దూరమైతే ఉన్నదో ఇక్కడ కూడా అంత దూరంలోనే త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని రాజ్ గోపాల్ రెడ్డి కి విన్నవించారు... చౌటుప్పల్ పట్టణంలో ఉన్న ప్రముఖ పరిశ్రమలకు లాభం చేకూర్చడానికే అలైన్మెంట్ మార్చారని విమర్శించారు... పరిశ్రమల యాజమాన్యాలకు మేలు చేయడానికి వందల మంది రైతుల వ్యవసాయ భూములు కోల్పోతున్నమని ఆవేదన చెందారు... త్రిబుల్ ఆర్ దక్షిణ భాగంలో మునుగోడు నియోజకవర్గం నుండి అత్యధికంగా రైతులు నిర్వాసితులవుతున్నారని , నేను కూడా రైతు కుటుంబం నుండి వచ్చానని రైతులు పడుతున్న కష్టాన్ని కనులారా చూశానని భూమికి రైతుకు మధ్య ఒక భావోద్వేగా అనుబంధం ఉంటుందని అన్నారు.. త్రిబుల్ ఆర్ ఉత్తర భాగం అలైన్మెంట్ ను టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే ఫైనల్ చేశారని.. ఉత్తర భాగంలో భూములు కోల్పోతున్న నిర్వాసిత రైతులు కేంద్ర ప్రభుత్వం దృష్టికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని గుర్తు చేశారు... దక్షిణభాగం అలైన్మెంట్ ప్రకటించే సందర్భంలో ఈ అలైన్మెంట్లో భూములు కోల్పోతున్న సంబంధిత శాసనసభ్యుల కు సమాచారం అందించి వారి సలహాలు సూచనలు తీసుకుంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు... అలైన్మెంట్ ప్రకటన మీలాగే నేను కూడా పేపర్లో చూశానని చెప్పారు... నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వంలో ఉన్న కేంద్ర మంత్రి గట్కరితో కూడా మాట్లాడతానని హామీ ఇచ్చారు... మీకు న్యాయం జరిగేంతవరకు శాసన సభ్యునిగా మీతో పాటు కలిసి పోరాడుతానని తెలిపారు.. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో నారాయణపూర్ మండలానికి చెందిన పలు గ్రామాల రైతులు, గట్టుప్పల్ మండలానికి చెందిన పలు గ్రామాల రైతులు ఉన్నారు

## మార్కండేయనగర్ లడ్డూ రూ.75 వేలు వేలంలో లడ్డూను సొంతం చేసుకున్న పగిడిమర్రి ప్రవీణ్ కుమార్ నేత

07 గండిపేట్ 01



**గండిపేట్ : సూర్య ప్రతినిధి** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ లో నవోదయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన గణనాథుని లడ్డూని రూ.75 వేలకు పగిడిమర్రి ప్రవీణ్ కుమార్ నేత, కైవసం చేసుకున్నారు. వేలం పాటలోఅందరికంటే అధికంగా పాడి సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీరాంజనేయ దేవాలయం కమిటీ అధ్యక్షులు గద్దె కృష్ణ, బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ, పగిడిమర్రి సూర్యనారాయణ,గద్దె యాదగిరి, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విడెం రమేష్, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రావుల నవీన్, ప్రధాన కార్యదర్శి, యాదగిరిభాస్కర్, నవోదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట పవన్ కుమార్, స్థానికులు, పెద్దలు మునగపాటి విష్ణు, తిరునగర్ గోపాల్, తిరునగర్ లక్ష్మణ్, వర్కల చందు, శిరం దాస్ నరేందర్, కర్నాటి శ్రీనివాస్, శివ, మల్లేష్, భానుచందర్, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## 75, 000/- వేలకు లడ్డూను కైవసం చేసుకున్న శ్రీనివాస్ యాదవ్....



**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ డివిజన్ గుట్టల బేగంపేట్ లో ని గుట్టల బేగంపేట్ యూత్ అసోసియేషన్ గణేష్ వారి ఆధ్వర్యంలో కొలువైన గణనాధుని వద్ద నిత్య పూజలు అందుకున్న లడ్డూ ప్రసాదం ల వేలం పాటలు పోటా పోటీగా నడిచాయి స్వామి వారి లడ్డూ ను శ్రీనివాస్ యాదవ్ 75,000/- రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా గుట్టల బేగంపేట్ యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం విఘ్నేశ్వర స్వామి నవరాత్రుల మహోత్సవం ను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలియ జేశారు. స్వామి వారి లడ్డూ ప్రసాదం ను దక్కించుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు విఘ్నాలు తొలగించి విజయాలు సాధించేలా స్వామీ వారి కృపా కటాక్షముల ఉండాలని ఆకాంక్షించారు. వారికి శాలువా లతో సత్కరించి అభినందనలు తెలిపారు. వేలంపాట పాడి తీసుకున్నారు. వారిని కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించి, స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల వారి కుటుంబ సభ్యులకు ఉండాలి అని ఆకాంక్షించారు

## విఘ్నేశ్వర స్వామి లడ్డు వేలం పాట 3,52,000 కు నాగేశ్వర్ గౌడ్ కైవసం..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** మియాపూర్ యూత్ అసోసియేషన్ అద్వర్యంలో నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో మియాపూర్ వాస్తవ్యులు, ఓ బి సి అధ్యక్షుడు రంగారెడ్డి జిల్లా అర్బన్ రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ లడ్డు వేలం పాటలో 3,52,000 రూపాయలకు దకించుకున్నారు.లడ్డూ ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా అందుకొన్నారు. మరోక లడ్డూ లక్కీ డ్రా లో కలల్ శుభాన్ గౌడ్ కి రావటం జరిగింది.ఈ కార్యక్రమంలో బండారు రాంచందర్ ముధిరాజ్,రాచమల్ల వెంకటేష్ గౌడ్, వీరమల్ల వీరేందర్ గౌడ్, బండారు అశోక్ ముధిరాజ్, రాచమల్ల కృష్ణ గౌడ్, వీరమల్ల ప్రవీణ్ గౌడ్, వీరమల్ల ప్రశాంత్ గౌడ్, తాంద్ర రాజు గౌడ్, లక్ష్మీనారాయణ ముధిరాజ్,బండారు గోపాల్ ముధిరాజ్,రాచమల్ల భాస్కర్ గౌడ్,యెల్లంకి శ్రీనివాస్ గౌడ్, ఎలియాస్ షరీఫ్,బందరు మోహన్ ముధిరాజ్,బండారు మహేందర్ ముధిరాజ్, తాంద్ర రాంచందర్ గౌడ్,మన్నె సురేష్ ముధిరాజ్, మన్నె విజయ్ ముధిరాజ్, బండారు శ్రీనివాస్ ముధిరాజ్, కందికొండ శ్రీనివాస గౌడ్,తాంద్ర శంకర్ గౌడ్,తాంద్ర రమేష్ గౌడ్, మునికొండ రాజు,శ్రీశైలం ముధిరాజ్, మన్నె నరేందర్ ముధిరాజ్, తధితరులు పాల్గొన్నారు.


## నిరుపయోగంగా వాటర్ ప్లాంట్.. ఉపయోగంలోకి వచ్చేది ఎప్పుడో...?

**తాగునీరు కై బిందెలతో పరుగులు పెడుతున్న కాలనీ వాసులు...**

**రెండు నెలలు గడుస్తున్నా నేటికీ మరమ్మతులు లేని వాటర్ ప్లాంట్...**

**తాగునీటి సమస్యల పై కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు చేస్తున్న అధికారులు.**

**ఇట్టి సమస్యలు పేపర్లో వచ్చినా పట్టించుకునే దిక్కే లేదా అంటున్న స్థానికులు**




**పెబ్బేరు. సెప్టెంబర్ 7 (ప్రభాత సూర్య )** పెబ్బేరు మున్సిపాలిటీలోని 9వ వార్డులోని గాంధీ బొమ్మ దగ్గర ఉన్న వాటర్ ప్లాంట్ చెడిపోయి రెండు నెలలు గడుస్తున్నా ఇట్టి సమస్య పై సంబంధిత సిబ్బంది, అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తూ నేటికి మరమ్మతులు చేయించక పోవడంతో కాలనీ వాసులకు తాగునీటి సమస్య కష్ట మైపోయిందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇటువంటి సమస్యలు ఎక్కడ ఉన్న మున్సిపల్ అధికారులు, సంబంధిత సిబ్బంది అట్టి సమస్య పై తక్షణమే స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేసినప్పటికీ అటువంటి సమస్యలు తమకు పట్టనట్లు వ్యవహరించడం ఏమిటని, ఇదేమైనా వేసవి కాలమా అంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు స్థానిక ప్రజలు. ఈ వాటర్ ప్లాంట్ మరమ్మతులు చేయించకుండా ఇంకా ఎన్ని రోజులు ఇలా నిరుపయోగంగా ఉంచుతూ ప్రజలకు ఇబ్బంది పెడతారని, ఇట్టి విషయం పై మున్సిపల్ అధికారులు దృష్టి పెట్టి తక్షణమే సమస్యను పరిష్కరించాలని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

# వసతిగృహాలలో ఉండే విద్యార్థుల ఆరోగ్యం పట్ల సిబ్బంది చాలా జాగ్రత్తగా ఉండాలి

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతివారం విద్యార్థినులకు సి.బి.పి టెస్టులు నిర్వహించండి

జ్వరాల బారిన పడిన విద్యార్థులకు నయం అయ్యేంతవరకు ఇక్కడే చికిత్స అందించి ఆ తర్వాత ఇంటికి పంపించండి

ప్రతి విద్యార్థినికి మొదట క్రమశిక్షణ అవసరం ఆ తర్వాతే చదువు

ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

మోడల్ పాఠశాల వసతిగృహ తనిఖీలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 07( ప్రభాత సూర్య):** ఓవైపు ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి, ప్రభుత్వ బడులలో చదివే పేద విద్యార్థులను ప్రోత్సహించడానికి నగదు బహుమతులు, జ్ఞాపికలు అందిస్తూనే... మరోవైపు రెసిడెన్షియల్ పాఠశాలలు వసతి గృహాల్లో ఉండే విద్యార్థిని విద్యార్థులకు మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ఇప్పటికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 18 రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఏ ఏ సమస్యలు ఉన్నాయనే అంశాలపై తన వ్యక్తిగత ఇంజనీర్ల బృందం తో పరిశీలన చేయించి నివేదిక తెప్పించుకున్నారు... ఆ నివేదిక ప్రకారము విద్యార్థిని విద్యార్థులకు మౌలిక సదుపాయాల అభివృద్ధి నూతన బాత్రూంలు టాయిలెట్స్, కాంపౌండ్ వాల్ తోపాటు ప్లే గ్రౌండ్ క్లియరెన్స్ లాంటి పనులకు శ్రీకారం చుట్టారు... దాంట్లో భాగంగానే వీలైనప్పుడల్లా ప్రతి రెసిడెన్షియల్ పాఠశాల మరియు వసతి గృహాలను సందర్శించి విద్యార్థిని విద్యార్థులు ఎదురుకొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుంటున్నారు... ఆ సమస్యల పరిష్కారం కోసం స్థానిక నాయకులతో పాఠశాల అభివృద్ధి కమిటీలు వేస్తూ అభివృద్ధి పనులను చేయిస్తున్నారు... యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్ మండలంలోని మోడల్ స్కూల్ వసతి గృహాన్ని తనిఖీ చేశారు... విద్యార్థినులను వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు... వెంటనే స్థానిక నాయకులతో వసతి గృహ పాఠశాల అభివృద్ధి కమిటీ వేసి సమస్యల పరిష్కారం కోసం పని ప్రారంభించారు... అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు క్రమశిక్షణ చాలా అవసరమని క్రమశిక్షణతో చదువుతూ ముందుకు వెళ్లాలని సూచించారు... విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు... సీజనల్ వ్యాధుల సమయంలో ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ప్రతివారం సి బి పి టెస్టులు నిర్వహించాలని, జ్వరాల పారిన పాడిన విద్యార్థినులకు ఇక్కడే మెరుగైన చికిత్స అందించి నయం అయిన తర్వాతే వారి ఇంటికి పంపించాలని సూచించారు... వసతి గృహాలలో ఉండే విద్యార్థులకు సరిపడా అదనపు తరగతి గదులు, బాత్రూంలు, టాయిలెట్స్, దోమలు రాకుండా మెష్ లాంటివాటి తోపాటు మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు మండలానికి చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

**గట్టుప్పల్ ప్రభాతసూర్య 7** గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే నిధులు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం గట్టుప్పల్ మండల పరిధిలోని తేరటు పల్లి గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 11 సంవత్సరాలుగా ప్రజాసమస్యల పరిష్కారానికి వెనుకబడుతూ, విధ్వంస పాలన కొనసాగిస్తోందని గంభీరంగా విమర్శించారు. అనంతరం, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రత్యేకంగా, స్థానిక సంస్థల ఎన్నికలు జరగడం లేదు కాబట్టి గ్రామాల్లో ప్రజాసమస్యలు పరిష్కరించబడటం లేదని, వెంటనే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి ప్రజల సమస్యలు తక్షణ పరిష్కారం కావాలంటూ డిమాండ్ చేశారు. గత ఏడాది కాలంగా అధికారుల ఇన్చార్జి పాలన ద్వారా జవాబుదారితనం లేకపోవడంతో గ్రామీణ అభివృద్ధి నిలిచిపోయిందని ఆయన తెలిపారు. ఒకప్పుడు పల్లె వెలుగు బస్సులు మారుమూల గ్రామాల వరకూ వెళ్ళేవి కానీ ప్రస్తుతం ఆ సేవలు నిలిపివేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, పల్లె వెలుగు బస్సులను వెంటనే పునరుద్ధరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇటివలె కాకుండా గ్రామాల్లో ఉన్న సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి వాటిపై పోరాటాలు నిర్వహించాలని, సమస్య పరిష్కారం వరకు ప్రజా పోరాటాలను కొనసాగించాలని కార్యకర్తలకు ఆహ్వానించారు. అంతేకాక, సెప్టెంబర్ 12న కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభలు మండల కేంద్రాల్లో, గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని, మేధావులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాం ఏచూరి వర్ధంతిని జయప్రదంగా చేయాలని ఆయన అన్నారు.



ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం నాయకులు: పగిళ్ల శ్రీనివాస్, అచ్చిన శ్రీనివాస్, వల్లూరు శ్రీశైలం, మల్గే శివ, బండారి కృష్ణయ్య, పబ్బు మారయ్య, కట్ట కృష్ణయ్య, సత్తయ్య, విజిలి రాములు, అచ్చిన బీరయ్య తదితర నాయకులు. పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని లడ్డు వేలం 5,15001/- రూపాయలు..

ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్

**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ డివిజన్ హార్జిన్ భాస్తి లో ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ వారి ఆధ్వర్యంలో కొలువైన గణనాధుని వద్ద నిత్య పూజలు అందుకున్న లడ్డూ ప్రసాదం ల వేలం పాటలు పోటా పోటీగా నడిచాయి స్వామి వారి మొదటి పెద్ద లడ్డూ ను ఈరన్ గణేష్ , సాయి 5,15001/- ల కు ఈరన్ గణేష్, సాయి దక్కించుకున్నారు. అదేవిధంగా కలశం చెంబును 1,20,001/- ల కు ఈరన్ రాజు,జ్ఞానేశ్వర్ కైవాసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలియ జేశారు. స్వామి వారి లడ్డూ ప్రసాదం ను దక్కించుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు విఘ్నాలు తొలగించి విజయాలు సాధించేలా స్వామీ వారి కృపా కటాక్షముల ఉండాలని ఆకాంక్షించారు. వారికి



శాలువా లతో సత్కరించి అభినందనలు తెలిపారు. వేలంపాట



పాడి తీసుకున్నారు. వారిని కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించి, స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల వారి కుటుంబ సభ్యులకు ఉండాలి అని ఆకాంక్షించారు.

# ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**చౌటుప్పల్ సెప్టెంబర్ 7 ప్రభాత సూర్య.** భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మండల ఆధ్వర్యంలో ఆదివారం దేశ ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. నెక్స్ట్ జనరేషన్ ఆఫ్ జీఎస్టీ పేరుతో దేశ ప్రజలకు దసరా, దీపావళి కానుకగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయం హర్షించదగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు శాగ చంద్రశేఖర్ రెడ్డి, తాటిపాముల శివ కృష్ణ గౌడ్ దూడల బిక్షం గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఉడుగు యాదయ్య గౌడ్,బత్తుల జంగయ్య గౌడ్,చింకని మల్లేశం యాదవ్, ఉడుగు వెంకటేశం గౌడ్, ఉబ్బు బుచ్చయ్య, కట్ట కృష్ణ, నూనె సహదేవ్, పొట్ట బతిని బాలరత్నం, పర్నే శ్రీనివాసరెడ్డి, పబ్బతి శేఖర్ గౌడ్,లాగ్గొని పాండు గౌడ్, మెలిగే వెంకటేశం ,మునగాల ఉపేందర్ రెడ్డి,కడవేరు పండు, ఎల్లంకీ పండు, వెంకట్ రెడ్డి, భాస్కర్, రవీందర్, శ్రీనివాస్, మల్లేష్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు .




## త్రిబుల్ ఆర్ వల్ల నష్టపోయే రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలి

రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం



**గట్టుపల్ ప్రభాతసూర్య 7** త్రిబుల్ ఆర్ రోడ్డు ప్రాజెక్ట్ కారణంగా భూములు కోల్పోయే రైతులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని అమలు చేయాలని, 2013 చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసి నష్టపోయే రైతులకు నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం ఆదివారం గట్టుప్పల్ మండల పరిధిలోని తేరటుపల్లి గ్రామంలో న్యాయహక్కుల కోసం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం త్రిబుల్ ఆర్ రోడ్డు విస్తరణపై మూడు అలైన్మెంట్లను పరిశీలించిందని, అయితే మూడవ అలైన్మెంట్ అమలు చేయడంలో రైతులు భారీగా భూములు కోల్పోతున్నారని పేర్కొన్నారు. అందువల్ల తక్షణమే ఆ రోడ్డు పనులను నిలిపి, భూమి పోయే రైతులకు నష్టపరిహారం చెల్లించిన తర్వాత మాత్రమే మిగిలిన పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా, భూములు కోల్పోయే రైతులకు ఇచ్చే నష్టపరిహారాన్ని ఓపెన్ వాల్యూ వెషన్ ఆధారంగా నాలుగు రెట్లు పెంచి ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి మద్దతుగా అభ్యర్థించారు. లేకపోతే రోడ్డు విస్తరణ పనులు అడ్డుకుంటామని బండ శ్రీశైలం హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు పగిళ్ల శ్రీనివాస్, అచ్చిన శ్రీనివాస్, వల్లూరి శ్రీశైలం, మల్గే శివ, బండారి కృష్ణయ్య, పబ్బు మారయ్య, కట్ట కృష్ణయ్య, సత్తయ్య, విజిలి రాములు అచ్చిన బీరయ్య ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మునుగోడు నియోజకవర్గంలో ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడొద్దు

కంటి సమస్యతో బాధపడుతున్న వారికి కార్పొరేట్ వైద్యం

ఇప్పటికే 7 విడతల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 1116 మందికి ఆపరేషన్లు పూర్తి

నియోజకవర్గంలో నిరంతర ప్రక్రియ గా కొనసాగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరాల నిర్వహణ

8వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి




**సంస్థాన్ నారాయణపూర, సెప్టెంబర్ 07( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో 8వ విడత ఉచిత వైద్య శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. నియోజకవర్గంలో ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడొద్దనే ఆలోచనతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలకు భారీ స్పందన వస్తోంది..మునుగోడు నియోజకవర్గంలో ఇప్పటికే నిర్వహించిన 7 ఉచిత కంటి వైద్య శిబిరాలలో 4827 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 1116 మందికి కంటి ఆపరేషన్లు సక్సెస్ ఫుల్ గా పూర్తి చేశారు. సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన 8 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరానికి మండలంలోని 28 గ్రామ పంచాయతీల నుండి 50 సంవత్సరాల పైబడిన వారు పెద్ద సంఖ్యలో వచ్చి తమకండ్లను పరీక్షించుకున్నారు... కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆపరేషన్లకు ఎంపికైన వారిని వెంటనే బస్సులలో హైదరాబాద్ కు తరలించారు..కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫీనిక్స్ ఫౌండేషన్ శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 07( ప్రభాత సూర్య):** దీపావళి కానుకగా భారత ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీ స్లాబ్ రేట్లు గణనీయంగా తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయానికి నిత్యవసర వస్తువులతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులు అయినటువంటి టీవీలు ఫ్రిజ్లు ఆటోమొబైల్ సంబంధించిన కార్లు కమర్షియల్ వాహనాల మీద జిఎస్టిని గణనీయంగా తగ్గించి అంత్యోదయ యోజన సిద్ధాంతానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు సుర్విరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసోజు వెంకటాచారి, జిల్లా నాయకులు భాస్కర నరసింహ, నందగిరి జగత్, మండల ప్రధాన కార్యదర్శి బండమీది కిరణ్, నాయకులు గొల్లూరి యాదగిరి, ఉష్కాగుల గిరిబాబు గౌడ్, గుండె మల్లేష్ యాదవ్, శికిలమెట్ల వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, బోడ శివ, మొగుదాల స్వామి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# ‘సైమా ’లో సత్తా చాటిన ‘కమిటీ కుర్రోళ్లు’

‘సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ 2025’(సైమా) లో ‘కమిటీ కుర్రోళ్లు’ సినిమా సత్తా చాటింది. బెస్ట్ డెబ్యూ ప్రొడ్యూసర్‌గా నిహారిక కొణిదెలకు, బెస్ట్ డెబ్యూ యాక్టర్ గా సందీప్ సరోజ్ కి సైమా అవార్డు వచ్చింది. నిర్మాతగా తొలి ఫీచర్ ఫిల్మ్‌తోనే నిహారిక టాలీవుడ్‌లో ఓ హిస్టరీని క్రియేట్ చేసినట్టు అయింది. ఈ మూవీకి యదు వంశీ డైరెక్టర్‌గా, ఎదురురోలు రాజు సినిమాటోగ్రఫర్‌గా, అనుదీప్ దేవ్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పని చేశారు. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్లపై పద్మజ కొణిదెల, జయలక్ష్మి అడపాక నిర్మించిన ఈ చిత్రం గతేడాది ఆగస్టులో రిలీజై బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. రూ.9 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం రూ. 24.5 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. దీంతో పాటు జాతీయ, రాష్ట్ర స్థాయిలో అనేక? అవార్డులను సొంతం చేసుకుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో ‘కమిటీ కుర్రోళ్ళు’ చిత్రానికి జాతీయ సమైక్యత, మత సామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతిపై తీసిన ఉత్తమ ఫీచర్ ఫిల్మ్‌గా, దర్శకుడు యధు వంశీకి ఉత్తమ తొలి దర్శకుడిగా అవార్డులు సాధించిన సంగతి తెలిసిందే. రీసెంట్‌గా గామా అవార్డుల్లోనూ ‘కమిటీ కుర్రోళ్లు’ సత్తా చాటింది. బెస్ట్ డెబ్యూ ప్రొడ్యూసర్‌గా నిహారిక కొణిదెలకు, బెస్ట్ డెబ్యూ డైరెక్టర్‌గా యదు వంశీకి గామా అవార్డులు వచ్చాయి.

# హాట్ హాట్‌గా జూనియర్ ఐశ్వర్యారాయ్..

## స్నేహ ఉల్లాల్ మళ్లీ వచ్చేసింది..!

ఉల్లాసంగా ఉత్సాహంగా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది ఒమన్ సుందరి స్నేహ ఉల్లాల్. మెస్మరైజింగ్ లుక్, మెరిసే కళ్లతో జూనియర్ ఐశ్వర్యారాయ్‌గా పేరు తెచ్చుకున్న ఈ బ్యూటీ పలు తెలుగు చిత్రాల్లో నటించింది. తెలుగులో చివరగా 2013లో యాక్షన్ 3డీ మూవీలో మెరిసిన ఈ భామ ప్రస్తుతం హిందీ సినిమాలతో బిజీగా ఉంది. అయితే చాలా కాలంగా టాలీవుడ్‌లో కనిపించని ఈ బ్యూటీ తాజాగా బికినీలో అందాలు ఆరబోస్తూ నెట్టింట పోస్ట్ చేసిన ఫొటోలు హాట్ టాపిక్‌గా మారాయి. బ్లాక్ బికినీలో హాట్ హాట్‌గా హొయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. పిల్లి కళ్ల సుందరి స్నేహ ఉల్లాల్ డార్క్‌షేడ్స్‌లో మెస్మరైజ్ చేస్తూ నెటిజన్ల, కుర్రకారుకు నిద్రపట్టకుండా చేస్తోంది. మియావ్ (పిల్లి కూత).. అంటూ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. అందాల హద్దులు చెరిపేసిన ఈ బ్యూటీ మరి తెలుగులో ఏదైనా సినిమా అనౌన్స్‌మెంట్ చేయనుందా..? ఏంటి అని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు.





## డ్యాన్సర్, సింగర్, హీరోయిన్.. ఇన్ని టాలెంట్స్ ఉన్నాయా?

రీసెంట్ వీకెండ్‌లో మూడు సినిమాలొస్తే ఏ మాత్రం అంచనాల్లేని ‘లిటిల్ హార్ట్స్’ అనే చిన్న చిత్రం ఊహించని సక్సెస్ అందుకుంది. తొలిరోజే బ్రేక్ ఈవెన్ అయినట్లు తెలుస్తోంది. అయితే ఈ మూవీలో లీడ్ రోల్స్ చేసిన మౌళి, శివాని నాగారంతో పాటు హీరో ఫ్రెండ్‌గా చేసిన జయకృష్ణని అందరూ ప్రశంసిస్తున్నారు. మౌళి, జయకృష్ణ యూట్యూబర్స్ అని చాలామందికి తెలుసు. కానీ కాత్యాయని పాత్రలో హీరోయిన్‌గా కనిపించిన శివాని ఎవరా అని సెర్చ్ చేస్తున్నారు? ఇంతకీ ఎవరీమె? డీటైల్స్ ఏంటి? ఈ సినిమాలో మౌళితో పాటు కాత్యాయని పాత్రలో శివాని కూడా ఆకట్టుకుంది. ఈమె ఇదివరకే ఓ తెలుగు సినిమాలో చేసింది. అయితే ఈమె యాక్టింగ్‌తోపాటు సింగర్ కమ్ ట్రైన్డ్ కూచిపూడి డ్యాన్సర్ కూడా. 1988లో హైదరాబాదులో పుట్టిన శివానీ.. చిన్నతనం నుంచే కూచిపూడి నేర్చుకుంది. విల్లా మేరీ కాలేజీలో కామర్స్‌లో డిగ్రీ చేసింది. ‘అంత?ర్గత’ అనే షార్ట్ ఫిల్మ్‌తో నటిగా మారింది. 2020లో మిస్టర్ గర్ల్ ఫ్రెండ్ అనే వెబ్ సిరీస్‌లో నటించింది. న్ స్టాలో చూసి ‘అంబాజీపేట మ్యారేజీ బ్యాండు’ చిత్రంలో ఛాన్స్ ఉందని శివానికి తెలిసింది.

## స్వాతిముత్యం డైరెక్టర్‌తో సంతోష్ శోభన్ కామెడీ ఎంటర్‌టైనర్



గోల్కొండ హైస్కూల్ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై లీడ్ రోల్‌లో డెబ్యూ ఇచ్చి అందరినీ సర్‌ప్రైజ్ చేశాడు సంతోష్ శోభన్. కొత్తదనంతో కూడిన కథలను ఎంపిక చేసుకుంటూ ప్రేక్షకులకు వినోదాన్ని అందించే ప్రయత్నంలో ఎప్పుడూ ముందుంటాడు సంతోష్ శోభన్. అయితే బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నా సంతోష్ శోభన్‌కు ఆశించిన స్థాయిలో బ్రేక్ మాత్రం పడటం లేదు. ఇదిలా ఉంటే ఈ యంగ్ యాక్టర్ స్వాతిముత్యం ఫేం లక్ష్మణ్ కే కృష్ణ డైరెక్షన్‌లో సినిమాకు సంతకం చేశాడు. లక్ష్మణ్ కే కృష్ణ చాలా రోజులకు సంతోష్ శోభన్‌కు సెట్టయ్యే కథాంశంతో ఆడియెన్స్ ముందుకు రాబోతున్నాడట. ఇంకా టైటిల్ ఫిక్స్ చేయని ఈ ప్రాజెక్ట్ వచ్చే నెలలో సెట్స్‌పైకి వెళ్లనుంది. ఈ చిత్రాన్ని 2026 వేసవిలో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా సినిమా ఉండబోతుందట. బెల్లంకొండ గణేశ్‌ను పరిచయం చేస్తూ తెరకెక్కించిన స్వాతిముత్యం విక్కీ డోనర్ లైన్‌లో సాగుతూ ప్రేక్షకుల నుంచి మిక్స్‌డ్ రెస్పాన్స్ రాబట్టుకుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సపోర్ట్‌తో సినిమా చాలా మంది ప్రేక్షకులకు రీచ్ అవ్వగా.. భావోద్వేగపూరిత అంశాలను హ్యాండిల్ చేయడంలో లక్ష్మణ్ కే కృష్ణ సక్సెస్ అయ్యాడనే చెప్పాలి. కాగా ఇదిలా ఉంటే సంతోష్ శోభన్ ఇప్పటికే మూడు సినిమాలను లైన్‌లో పెట్టాడు. కపుల్ ఫ్రెండ్లీ, జోరుగా హుషారుగా షికారు పోదామా సినిమాలతోపాటు మరో ప్రాజెక్ట్‌ను కూడా ఓకే చేశాడు.

# తమిళం, మలయాళ విజేతలు వీళ్లే!



దుబాయ్ వేదికగా ‘సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్’ (సైమా) వేడుక ఘనంగా జరుగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు తమిళ, మలయాళ చిత్రాలకు అవార్డులు అందజేశారు నిర్వాహకులు. కోలీవుడ్ నుంచి ఉత్తమ చిత్రంగా అమరన్, మలయాళం నుంచి ఉత్తమ చిత్రంగా ‘మంజుమ్మల్ బాయ్స్’ ఎన్నికయ్యాయి. ఇక తమిళ్‌లో ఉత్తమ నటి అవార్డ్‌ను అమరన్‌కు గాను సాయి పల్లవికి లభించింది. ఉత్తమ నటుడిగా ‘పృథ్వీరాజ్ సుకుమారన్’ (ది గోట్ లైఫ్) నిలిచాడు. తమిళంలో అమరన్, మహారాజా, లబ్బర్ పందు చిత్రాలకు, మలయాళంలో ది గోట్ లైఫ్ చిత్రానికి అత్యధిక అవార్డులు వచ్చాయి.

‘సైమా’ విజేతలు (కోలీవుడ్)
ఉత్తమ చిత్రం : అమరన్
ఉత్తమ దర్శకుడు: రాజ్ కుమార్ పెరియసామి(అమరన్)
ఉత్తమ నటి : సాయి పల్లవి(అమరన్)
ఉత్తమ విలన్ : అనురాగ్ కశ్యప్(మహారాజా)
ఉత్తమ సంగీత దర్శకుడు : జీవీ ప్రకాశ్ (అమరన్)
ఉత్తమ కమెడియన్ : బల శరవణన్(లబ్బర్ పందు)
ఉత్తమ నటుడు(క్రిటిక్స్) : కార్తి (మెయ్యజగన్)
ఉత్తమ నటి(క్రిటిక్స్): దుషారా విజయన్ (రాయన్)
ఉత్తమ దర్శకుడు(క్రిటిక్స్): నిథిలన్ సామినాథన్(మహారాజ)
ఉత్తమ నూతన దర్శకుడు: తమిళరాసన్(లబ్బర్ పందు)

‘సైమా’ విజేతలు (మాలీవుడ్)
ఉత్తమ చిత్రం : మంజుమ్మల్ బాయ్స్’
ఉత్తమ దర్శకుడు: బ్లెస్సీ (ది గోట్ లైఫ్)
ఉత్తమ నటి : ఊర్వశి(ఉళ్లోళుక్కు)
ఉత్తమ విలన్ : జగదీష్(మార్కో)
ఉత్తమ సంగీత దర్శకుడు : దిబు నినన్ థామస్(ఏఆర్ఎం)
ఉత్తమ కమెడియన్ : శ్యామ్ మోహన్(ప్రేమలు)
ఉత్తమ నటుడు(క్రిటిక్స్) : ఉన్ని ముకుందన్(మార్కో)
ఉత్తమ నూతన దర్శకుడు: జోబూ జార్జ్(పని)
ఉత్తమ నూతన నటుడు(క్రిటిక్స్) : కేఆర్ గోకుల్(ది గోట్ లైఫ్)

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.